News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in


# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :133 | ఖమ్మం | శనివారం, జూన్ 28, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## రేపు నిజామాబాద్‌కు కేంద్ర మంత్రి అమిత్ షా రాక



- పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్న కేంద్ర మంత్రి
- 29న మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానాశ్రయానికి రాక
- అక్కడి నుంచి నేరుగా నిజామాబాద్ పర్యటనకు పయనం
- అమిత్ షా పర్యటన కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్న బీజేపీ శ్రేణులు

వివరాలు 2లో..

## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- తెలంగాణలో పురపాలక ఎన్నికల నిర్వహణలో జాప్యం
- జోక్యం చేసుకున్న ఉన్నత న్యాయస్థానం
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ
- ఎన్నికలు ఎందుకు ఆలస్యమయ్యాయో చెప్పాలని ఆదేశం
- తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా




తెలంగాణలో పురపాలక ఎన్నికల నిర్వహణలో జరుగుతున్న జాప్యంపై రాష్ట్ర హైకోర్టు దృష్టి సారించింది. నిర్ణీత సమయంలో ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదో స్పష్టం చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, ప్రభుత్వ స్పందనను కోరింది. రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం జరుగుతోందన్న ఆరోపణల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించింది. సకాలంలో ఎన్నికలు జరపకపోవడానికి గల కారణాలను తమకు నివేదించాలని నోటీసులో స్పష్టంగా పేర్కొంది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసింది.




# అన్నపూర్ణ క్యాంటీన్లకు కొత్త రూపు

### రూ. 5కే బ్రేక్ ఫాస్ట్, లంచ్ ..
### సీటింగ్ అరేంజ్ మెంట్ తో పక్కా భవనాలు



- ఇందిరా క్యాంటీన్లుగా నామకరణం
- పక్కా భవనాల కోసం రూ. 10 కోట్లు
- లంచ్, బ్రేక్ ఫాస్ట్ బాధ్యత హరేకృష్ణ ఫౌండేషన్ కే
- పర్యవేక్షణకు ప్రత్యేక స్టాండింగ్ కమిటీ
- ఫస్ట్ ఫేజ్ మెనూలో ఉప్మా, ఇడ్లీ!

వివరాలు 2లో..



## తిరుమల కల్తీ లడ్డూ కేసు... సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక



- రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పణ
- దర్యాప్తు పురోగతి, నిందితుల పిటిషన్ల వివరాలు వెల్లడి
- విచారణకు నిందితులు ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపణ
- సాక్షులను బెదిరిస్తున్నారని నివేదికలో పేర్కొన్న సిట్

వివరాలు 2లో..

## ఫోన్ ట్యాపింగ్ విచారణ ఏమైనా డైలీ సీరియలా?

- దుబ్బాక నుంచే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభం
- మొట్టమొదట తన ఫోనే ట్యాప్ అయిందని వెల్లడి
- సిట్ దర్యాప్తు ఓ డైలీ సీరియల్ అంటూ విమర్శ
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటయ్యాయని ఆరోపణ
- అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై తీవ్ర ఆగ్రహం
- ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకే ఇచ్చారంటూ ఆగ్రహం

వివరాలు 2లో..



## ఏపీ సర్కార్ కీలక నిర్ణయం... ఏరోస్పేస్-డిఫెన్స్ పాలసీ 4.0 ప్రకటన

- ఏపీ ప్రభుత్వం సరికొత్త ఏరోస్పేస్-డిఫెన్స్ విధానం
- 2025 నుంచి 2030 వరకు ఈ కొత్త విధానం అమలు
- రాష్ట్రానికి లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం
- వచ్చే ఐదేళ్లలో లక్ష మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని టార్గెట్
- ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 23 వేల ఎకరాల గుర్తింపు
- పెట్టుబడులకు వేగంగా అనుమతుల కోసం సింగిల్ డెస్క్ విధానం

వివరాలు 2లో..



## గేమ్ చేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా




- ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు
- వెల్‌నెస్, హ్యాపీనెస్ డెస్టినేషన్‌గా ఏపీని అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ
- రాష్ట్ర పర్యాటక సలహాదారుగా యోగా గురు బాబా రామ్‌దేవ్‌కు బాధ్యతలు
- పెట్టుబడిదారులకు గంటల్లోనే అనుమతులు, పరిశ్రమలకు ప్రోత్సాహకాల వెల్లువ
- నాలుగేళ్లలో హోటల్ గదుల సంఖ్యను 15 వేలకు పెంచడమే లక్ష్యం

వివరాలు 2లో..

## మంత్రి సీతక్కపై మావోయిస్టుల ఆగ్రహం

- ఆదివాసీల హక్కుల ఉల్లంఘనపై సీతక్క మౌనాన్ని తప్పుపట్టిన మావోలు
- కాంగ్రెస్ తెచ్చిన పెసా, 1/70 చట్టాలను గుర్తు చేసిన మావోయిస్టులు
- జీవో 49ని రద్దు చేయాలని డిమాండ్



తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కకు మావోయిస్టుల నుంచి తీవ్ర హెచ్చరిక ఎదురైంది. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు భంగం వాటిల్లుతున్నా, మంత్రిగా సీతక్క ఏమాత్రం స్పందించడం లేదని మావోయిస్టులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఈరోజు ఒక ప్రకటన విడుదల కావడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో అటవీ, పోలీస్ అధికారులు ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నా మంత్రి సీతక్క మౌనంగా ఉండటాన్ని వారు తీవ్రంగా తప్పుపట్టారు. గతంలో కాంగ్రెస్ పార్టీయే తీసుకొచ్చిన పెసా, 1/70 చట్టాలను మంత్రిగా సీతక్క విస్మరించారా అంటూ తమ లేఖలో సూటిగా ప్రశ్నించారు. ఆమె గిరిజనుల హక్కుల గురించి మాట్లాడకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కుల పరిరక్షణకు సీతక్క పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా, ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 49పై మావోయిస్టులు

వివరాలు 2లో..

## భర్తలను భార్యలే హత్య చేస్తున్నారు

- వివాహేతర సంబంధాల వల్లే దారుణాలు జరుగుతున్నాయన్న వీహెచ్
- కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలని ప్రజలకు పిలుపు
- తల్లిదండ్రులను, భర్తలను చంపొద్దని హితవు

సమాజంలో కుటుంబ బంధాలు దెబ్బతింటున్నాయని, ఒకప్పుడు భర్త క్షేమాన్ని కోరుకున్న భార్యలే ఇప్పుడు వారి ప్రాణాలు తీస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి. హనుమంతరావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో వివాహేతర సంబంధాల మోజులో పడి భర్తలను హత్య చేస్తున్న ఘటనలు పెరిగిపోవడంపై ఆయన ఆందోళన చెందారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.
పూర్వకాలంలో భార్యలు... తమ భర్తలను కాపాడాలని దేవుళ్లను ప్రార్థించేవారని, కానీ నేటి పరిస్థితులు పూర్తిగా తారుమారయ్యాయని వీహెచ్ అన్నారు. "ప్రేమ ఉంటే పెళ్లి చేసుకోండి, అంతేకానీ వివాహేతర సంబంధాల

వివరాలు 2లో..



## జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు.. పోలీసులకు హైకోర్టు ఆదేశం




- సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం జగన్‌కు తాత్కాలిక ఊరట
- నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దన్న న్యాయస్థానం
- ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఏపీ హైకోర్టు
- జగన్‌తో పాటు ఇతరులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై విచారణ
- కేసు తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా

వివరాలు 2లో..

# గేమ్ చేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా: సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటక చిత్రపటంలో అగ్రస్థానంలో నిలబెడతామని, గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. పర్యాటక రంగం రాష్ట్ర భవిష్యత్తుకు గేమ్ ఛేంజర్ వంటిదని, అందుకే ఈ రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్‌లో శుక్రవారం జరిగిన గ్లోబల్ ఫర్ సస్టైయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్‌టీ) టూరిజం కాన్క్లేవ్‌లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వెల్‌నెస్, హ్యాపీనెస్ ఫ్యూచర్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

**ఐటీని మించి ఉద్యోగాలు**

భవిష్యత్తు మొత్తం పర్యాటక రంగానిదే అని, అన్ని 'ఇజం'ల కన్నా టూరిజమే గొప్పదని తాను దశాబ్దాల క్రితమే చెప్పిన మాట ఇప్పుడు నిజమవుతోందని చంద్రబాబు అన్నారు. "వ్యవసాయం, ఐటీ, తయారీ రంగాల కన్నా ఎక్కువగా ఉద్యోగాలు కల్పించే సత్తా ఒక్క పర్యాటక రంగానికే ఉంది. ఈ రంగం 20 శాతం వృద్ధి సాధించగలదు. పెట్టుబడులను ఆకర్షించేలా, ప్రజలకు ఆరోగ్యం, సంపద, ఆనందాన్ని పంచేలా 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' నినాదంతో ముందుకు వెళు_న్నాం," అని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలం సహా అనేక పుణ్యక్షేత్రాలు, వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం, కోనసీమ అందాలు, హార్సిలీ హిల్స్ వంటివి ఏపీకి గొప్ప ఆకర్షణలని ఆయన పేర్కొన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టును కూడా చేపడుతున్నట్లు తెలిపారు.

**పెట్టుబడులకు రెడ్ కార్పెట్**

రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు అత్యంత వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. "అనుమతుల కోసం ఒక్క గంట కూడా వృధా కానివ్వం. రియల్ టైంలో అనుమతులు ఇచ్చేందుకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తున్నాం. మా ప్రభుత్వంలో అవినీతికి తావులేదు, కేవలం పారదర్శకత, జవాబుదారీతనం మాత్రమే ఉంటాయి," అని ఆయన స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలతో పాటు అనేక ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3 వేల హోటల్ గదులు ఉండగా, రాబోయే నాలుగేళ్లలో ఈ సంఖ్యను 15 వేలకు పెంచడమే లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.

**టూరిజం సలహాదారుగా బాబా రామ్‌దేవ్**

ఈ సందర్భంగా, రాష్ట్రంలో వెల్‌నెస్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు పర్యాటక సలహాదారుగా వ్యవహరించాలని బాబా రామ్‌దేవ్ ను చంద్రబాబు కోరారు. "యోగా ద్వారా ప్రజల్ని మీరు ఎలా ప్రభావితం చేశారో, అదే విధంగా ఏపీ పర్యాటక రంగానికి బ్రాండింగ్ చేసి పెట్టుబడులు తీసుకురావాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు. మదనపల్లిలో ఏర్పాటు చేయబోయే వెల్‌నెస్ సెంటర్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని కోరారు.

**గత అనుభవంతో భవిష్యత్ ప్రణాళిక**

మూడు దశాబ్దాల క్రితం తాను ఐటీ రంగాన్ని ప్రోత్సహించినప్పుడు ఎవరూ నమ్మలేదని, కానీ ఇప్పుడు దాని ఫలాలను తెలుగువారే ప్రపంచవ్యాప్తంగా అందుకుంటున్నారని చంద్రబాబు గుర్తుచేశారు. "అప్పుడు ప్రతి కుటుంబంలో ఒక ఐటీ నిపుణుడు ఉండాలని అన్నాను. ఇప్పుడు 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్' అనే నినాదాన్ని ఇస్తున్నాను. ఈ లక్ష్యం కూడా త్వరలోనే నెరవేరుతుంది. ఏపీలో మీ పెట్టుబడి సురక్షితం. ఇదే సరైన సమయం, ఇప్పుడు కాకపోతే అవకాశం కోల్పోతారు" అంటూ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. త్వరలో అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని విస్తృతంగా అమలు చేస్తామన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రభుత్వ పౌరసేవలన్నీ వాట్సాప్ ద్వారానే అందిస్తామని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని ఆయన హామీ ఇచ్చారు.

# ఏపీ సర్కార్ కీలక నిర్ణయం... ఏరోస్పేస్-డిఫెన్స్ పాలసీ 4.0 ప్రకటన

ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 'ఏపీ ఏరోస్పేస్-డిఫెన్స్ పాలసీ-4.0'ను ప్రకటించింది. 2025 నుంచి 2030 మధ్య కాలానికి వర్తించే ఈ సరికొత్త విధానం ద్వారా రాష్ట్ర పారిశ్రామిక రంగానికి కొత్త ఊపునివ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

**లక్ష కోట్ల పెట్టుబడులు, లక్ష ఉద్యోగాలే లక్ష్యం**

ఈ కొత్త విధానం ద్వారా వచ్చే ఐదేళ్లలో రాష్ట్రానికి ఏకంగా రూ. లక్ష కోట్ల కొత్త పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించుకుంది. దీని ద్వారా సుమారు లక్ష మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు స్పష్టం చేసింది. ఏరోస్పేస్, రక్షణ రంగాల్లోకి చిన్న, మధ్య తరహా పరిశ్రమలు , స్టార్టప్‌లతో పాటు భారీ సంస్థలను కూడా ప్రోత్సహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో పార్కులు**

పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఏరోస్పేస్, రక్షణ రంగ క్లస్టర్‌లను ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం ఇప్పటికే 23 వేల ఎకరాల భూమిని గుర్తించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. "హబ్ అండ్ స్పోక్" నమూనాలో ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్కులను అభివృద్ధి చేయనున్నారు. ఏపీఐఐసీ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించి ఈ పార్కులను అభివృద్ధి చేస్తుంది. ఈ పార్కుల్లో పెట్టుబడులు పెట్టే సంస్థలకు అవసరమైన అప్రోచ్ రోడ్లు, నిరంతర విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక వసతులను ప్రభుత్వమే కల్పించనుంది. ఈ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వ, ప్రైవేటు భూములను వినియోగించుకోవడానికి అనుమతినిచ్చింది.

**పెట్టుబడిదారులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు**

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సంస్థలకు ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా అనుమతులు ఇచ్చేందుకు "సింగిల్ డెస్క్ అప్రూవల్" విధానాన్ని అమలు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అంతేకాకుండా, పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, రాయితీలు కూడా ఇవ్వనున్నట్లు పాలసీలో స్పష్టంగా పేర్కొంది. ఈ ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుంచి ఐదేళ్ల పాటు లేదా కొత్త విధానం ప్రకటించే వరకు ఈ పాలసీ అమల్లో ఉంటుందని, ఇప్పటికే మంజూరు చేసిన ప్రయోజనాలను తగ్గించేది లేదని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

# ఫోన్ ట్యాపింగ్ విచారణ ఏమైనా డైలీ సీరియలా?

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసుపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. సిట్ దర్యాప్తు ఒక డైలీ సీరియల్‌లా సాగుతోందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని ఆయన ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ దుబ్బాక ఉపఎన్నికతోనే ప్రారంభమైందని, తాను మొదటి బాధితుడినని తెలిపారు.

"దుబ్బాక ఉపఎన్నిక సమయంలో నా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అప్పుడే డీజీపీకి ఫిర్యాదు చేశాను. కానీ ఇప్పటివరకు నా నుంచి వివరాలు తీసుకోలేదు. ఫిర్యాదు చేసిన నన్ను కాదని, సంబంధం లేని వ్యక్తులను సిట్ విచారణకు పిలుస్తోంది. మమ్మల్ని అడిగితే అన్ని ఆధారాలు ఇచ్చేవాళ్ళం కదా?" అని రఘునందన్ ప్రశ్నించారు. ఈ కేసు విచారణలో చివరికి గాడిద గుడ్డు తప్ప ఏమీ తేలదని ఆయన అన్నారు.

**కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలకే పరిమితమైందని రఘునందన్ రావు విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా పాలన సాగిస్తోందని మండిపడ్డారు. తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఫిర్యాదు చేస్తే నియోజకవర్గానికి వెళ్ళినప్పుడు సమాచారం ఇస్తే భద్రత కల్పిస్తామని పోలీసులు చెప్పారని ఆయన తెలిపారు. పథకాల పేర్లు మార్చడంపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్నపూర్ణ క్యాంటీన్ల పేరును 'ఇందిరమ్మ'గా మార్చడం దౌర్భాగ్యమని అన్నారు. "ఇందిరమ్మ పేరు చెబితే ఎమర్జెన్సీ గుర్తుకు వస్తుందనే కనీస ఇంగితజ్ఞానం కూడా కాంగ్రెస్ నేతలకు లేదు. మేయర్ ఇప్పటికైనా పేర్లు మార్చడంపై కాకుండా నగరంలో కుక్కల బెడద వంటి సమస్యలపై దృష్టి పెట్టాలి" అని హితవు పలికారు. ఇందిరమ్మ ఇళ్ళు కూడా అర్హులైన పేదలకు కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకే దక్కాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోనైనా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చారని నిరూపించాలని సవాల్ విసిరారు.

**బీఆర్ఎస్‌పైనా విమర్శనాస్త్రాలు**

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత కవితపై కూడా రఘునందన్ రావు స్పందించారు. "కవిత బీసీనా? పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా? పార్టీ అధ్యక్ష పదవి, శాసనసభాపక్ష నేత పదవి బీసీలకు ఇవ్వకుండా ఇప్పుడు బీసీ ఉద్యమం చేస్తామంటే ఎలా?" అని ప్రశ్నించారు. మతపరమైన రిజర్వేషన్లు తొలగిస్తే రాజ్యాంగ సవరణకు తాము సిద్ధంగా ఉన్నామని రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# మరోసారి విదేశీ పర్యటనకు ప్రధాని మోదీ..

- **జులై 2 నుంచి 9వరకు ఐదు దేశాల్లో మోదీ పర్యటన**
- **బ్రెజిల్ లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్న ప్రధాని మోదీ**
- **నమీబియా, ఘనా, ట్రినాడాడ్ , టొబాగో, అర్జెంటీనాలో మోదీ పర్యటన**



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నెల మూడో వారంలో సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాలలో ఐదు రోజుల పర్యటన చేసిన ప్రధాని మోదీ జులై మొదటి వారంలో బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు హాజరుకానున్నారు. ఈ క్రమంలో గ్లోబల్ సౌత్‌లోని అనేక కీలక దేశాల్లో మోదీ పర్యటించనున్నారు. ఈ దేశాలతో భారత్ సంబంధాలను మరింత విస్తరించేందుకు జులై 2 నుంచి 9 వరకు ఐదు దేశాల్లో పర్యటిస్తారు.

ఎనిమిది రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బ్రెజిల్‌తో పాటు ఘనా, ట్రినిడాడ్ టొబాగో, అర్జెంటీనా, నమీబియా దేశాలను సందర్శిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. తొలుత మోదీ ఘనాలో పర్యటిస్తారు. మూడు దశాబ్దాల కాలంలో భారత్ నుంచి ఘనాకు వెళ్తున్న మొదటి ప్రధానిగా మోదీ రికార్డు సృష్టించనున్నారు. రెండు దేశాల మధ్య ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారంపై చర్చలు జరుగుతాయి. అనంతరం రెండు రోజులు ట్రినిడాడ్ అండ్ టొబాగోలో పర్యటిస్తారు. 1999 తర్వాత భారత ప్రధాని ఆ దేశానికి వెళ్లడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో ప్రధాని మోదీ ట్రినిడాడ్, టొబాగో అధ్యక్షురాలు క్రిస్టీన్ కార్లా కంగలూ, ప్రధాన మంత్రి కమ్లా పెర్సాద్ బిస్సేసర్‌తో చర్చలు జరుపుతారు. మోదీ ఈ ద్వీప దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలోనూ ప్రసంగించే అవకాశం ఉంది.

తదుపరి అర్జెంటీనాను ప్రధాని మోదీ సందర్శిస్తారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం మరియు పెట్టుబడి వంటి కీలక రంగాలలో భారత దేశం %-% అర్జెంటీనా భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించడానికి అధ్యక్షుడు జేవియర్ మిలేతో ప్రధాని మోదీ విస్తృత చర్చలు జరుపుతారని విదేశాంగ శాఖ తెలిపింది. తర్వాత బ్రెజిల్ ప్రెసిడెంట్ లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా ఆహ్వానం మేరకు రియో డి జనీరోలో జులై 5 నుంచి 8 వరకు జరిగే 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో మోదీ పాల్గొంటారు. తదుపరి నమీబియా దేశంలో మోదీ పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు నెతుంబో నంది నదిత్వాతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. నమీబియా పార్లమెంట్‌లోను ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు.

## అన్నపూర్ణ క్యాంటీన్లకు కొత్త రూపు

హైదరాబాద్: అన్నపూర్ణ కేంద్రాలకు అధునాతన హంగులు రానున్నాయి. ప్రస్తుతం రూ. 5కు మధ్యాహ్నం భోజనం మాత్రమే అందిస్తున్నారు. ఇకపై ఉదయం వేళ బ్రేక్ ఫాస్ట్ కూడా అందించేందుకు జీహెచ్ఎంసీ ఏర్పాట్లు చేస్తోంది. మధ్యాహ్నం పూట భోజనం కూడా అందించేందుకు ప్లాన్ చేస్తోంది. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, ముఖ్యమంత్రిగా కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు భాగ్యనగరంలో "అన్నపూర్ణ" పేరుతో క్యాంటీన్లు ఏర్పాటయ్యాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి రాజధానికి వస్తున్న పేదలు మధ్యాహ్నం పూట అన్నపూర్ణ క్యాంటీన్లలోనే భోజనం చేస్తున్నారు. వీటిని ఇందిరా క్యాంటీన్లుగా మార్చాలని నగరపాలక సంస్థ నిర్ణయించింది. త్వరలోనే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను కూడా రూ.5కే అందించేలా చర్యలు చేపడుతున్నారు. భోజన కేంద్రాల మెనూనూ తిరిగి డిజైన్ చేస్తున్నారు ఀ ప్రతి ప్లేట్‌లో 400 గ్రాముల అన్నం, 120 గ్రాముల సాంబార్, 100 గ్రాముల కూరగాయ కూర, 15 గ్రాముల పచ్చడి(పికిల్) చేర్చేలా ప్లాన్ చేస్తున్నారు. దీనికి తోడు ఉదయం పూట బ్రేక్ ఫాస్ట్ కూడా అందించనున్నారు. మొదటిగా ఉప్మా, ఇడ్లీ మాత్రమే బ్రేక్ ఫాస్ట్ గా అందిస్తారని తెలుస్తోంది. తర్వాత పూరి, బోండాం, దోశ వంటివి అందించే అవకాశం ఉందని కూడా తెలుస్తోంది.

**150 ప్రాంతాల్లో సొంత భవనాల నిర్మాణం**

ప్రస్తుతం అన్నపూర్ణ కేంద్రాలు రోడ్డు పక్కన తుప్పు పట్టిన షెడ్లలో కొనసాగుతున్నాయి. అలా కాకుండా అధునాతన హంగులతో పక్కా భవనాలు నిర్మించేందుకు జీహెచ్ఎంసీ సిద్ధమవుతోంది. కొత్త భవనాల్లో కస్టమర్లు కూర్చొని టిఫిన్, భోజనం చేసేలా సీటింగ్ అరేంజ్ మెంటు కూడా ఉంటుంది. దీంతో పాటు తాగునీటి వసతిని కల్పిస్తారు. ప్రస్తుతం హైదరాబాద్ మహానగరంలో 150 అన్నపూర్ణ క్యాంటీన్లున్నాయి. వీటి సంఖ్యను పెంచేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రస్తుతం 11 ప్రాంతాల్లో సీటింగ్ క్యాంటీన్లను పునరుద్ధరించనున్నారు. 40 ప్రాంతాల్లో 40ఐ10 అడుగుల, 99 చోట్ల 20ఐ10 ఫీట్ల విస్తీర్ణంలో ఈ క్యాంటీన్లను నిర్మించనున్నారు. ఇందు కోసం రూ. 10 కోట్లు వెచ్చించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ప్రస్తుతం ఈ కేంద్రాలకు హరే కృష్ణ ఫౌండేషన్ భోజనాన్ని సరఫరా చేస్తోంది. టిఫిన్స్ బాధ్యత కూడా అదే సంస్థకు అప్పగించారు.

## భర్తలను భార్యలే హత్య చేస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

కోసం తల్లిదండ్రులను, భర్తలను చంపకండి" అని ఆయన విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరం నంబర్ వన్ స్థానంలో నిలవాలంటే ఇలాంటి చెడు సంప్రదాయాలకు, దురాచారాలకు ముగింపు పలకాలని ఆయన స్పష్టం చేశారు. కుటుంబ వ్యవస్థ పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని వీహెచ్ గుర్తుచేశారు. భార్యాభర్తలు అన్యోన్యంగా జీవించాలని, పిల్లలు తమ తల్లిదండ్రులను ప్రేమగా చూసుకున్నప్పుడే కుటుంబం బాగుంటుందని హితవు పలికారు.

## రేపు నిజామాబాద్‌కు కేంద్ర మంత్రి అమిత్ షా రాక

నిజామాబాద్ జిల్లా రైతులు ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఈ కార్యాలయం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం కోసం ఆయన ఈ నెల 29వ తేదీన నిజామాబాద్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి బీజేపీ వర్గాలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాయి.కేంద్ర మంత్రి అమిత్ షా ఈ నెల 29న మధ్యాహ్నం 1 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఆయన నేరుగా నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. జిల్లా రైతుల చిరకాల డిమాండ్‌గా ఉన్న పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు.

## మంత్రి సీతక్కపై మావోయిస్టుల ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ జీవోను అడ్డం పెట్టుకొని కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఈ జీవో వల్ల రాష్ట్రంలోని మూడు జిల్లాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేందుకే ఈ జీవోను తీసుకొచ్చారని ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేశారు.

వివాదాస్పదమైన జీవో నెం. 49ని తెలంగాణ ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని మావోయిస్టులు తమ లేఖలో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించినట్లు సమాచారం. ఈ లేఖ ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది.

## జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు.. పోలీసులకు హైకోర్టు ఆదేశం

పల్నాడు జిల్లా రెంటపాళ్ల గ్రామంలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి దాఖలైన క్వాష్ పిటిషన్లపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా వేసింది.పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య మృతికి వైఎస్ జగనే కారణమంటూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు క్వాష్ పిటిషన్లు దాఖలు చేసినందున, వారిపై దూకుడుగా వ్యవహరించవద్దని పోలీసు శాఖకు న్యాయమూర్తి సూచించారు.ఈ కేసులో జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, వ్యక్తిగత సహాయకుడు నాగేశ్వర్ రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిలను కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. వారంతా కూడా తమపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో వేర్వేరుగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లన్నింటిపై కలిపి న్యాయస్థానం విచారణ జరుపుతోంది.కాగా, జగన్ ప్రచార వాహనం కింద పడటం వల్లే సింగయ్య మృతి చెందాడని చెప్పడానికి స్పష్టమైన వీడియో ఫుటేజ్ అందుబాటులో ఉందని గుంటూరు ఎస్పీ సతీశ్ కుమార్ గతంలో వెల్లడించారు. సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్, డ్రోన్ దృశ్యాలు, స్థానికులు తీసిన వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జగన్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

## తిరుమల కల్తీ లడ్డూ కేసు... సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసు కుంది. ఈ కేసుకు సంబం ధించి సిట్ తన విచారణ నివేదికను సర్వోన్నత న్యాయస్థానానికి సమర్పించింది. దర్యాప్తులో వెలుగుచూసిన కీలక అంశాలతో కూడిన ఈ నివేదికను రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు అందజేసింది. ఈ కేసు దర్యాప్తులో ఇప్పటివరకు సాధించిన పురోగతిని, నిందితులు వివిధ న్యాయస్థానాలలో దాఖలు చేసిన పిటిషన్ల వివరాలను సిట్ తన నివేదికలో సమగ్రంగా పొందుపరిచినట్లు తెలుస్తోంది. కేసు విచారణ సజావుగా సాగకుండా నిందితులు సృష్టిస్తున్న అడ్డంకుల గురించి కూడా న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. దర్యాప్తు ప్రక్రియను అడ్డుకునేందుకు నిందితులు ప్రయత్నిస్తున్నారని సిట్ తన నివేదికలో పేర్కొన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అంతేకాకుండా, ఈ కేసులో మరిన్ని తీవ్రమైన ఆరోపణలను కూడా సిట్ తన నివేదికలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. నిందితులు సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వారిని బెదిరింపులకు పాల్పడుతున్నారని సిట్ పేర్కొన్నట్టు సమాచారం. ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన దర్యాప్తు బృందం, వాటిని నివేదికలో పొందుపరిచి సుప్రీంకోర్టుకు తెలియజేసింది. సిట్ నివేదికతో ఈ కేసు విచారణ మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

# ఐటీడీఏ పిఓగా సంవత్సరం పూర్తి అయినందుకు ఘన సన్మానం.






సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 27, అధికారులు సిబ్బంది అందరం కలిసి మెలసి ఐకమత్యంగా ఉండి ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడి పనిచేయడం వలన అనుకున్నది సాధించి ఐ టి డి ఏ కు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చేలా కృషి చేశామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు తీసుకొని సంవత్సరం కాలం పూర్తి అయినందున ఐటీడీఎ యూనిట్ అధికారులు, సిబ్బంది ఏర్పాటు చేసిన వార్షికోత్సవ కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో స్థానిక సంస్థల జేసీగా పనిచేసిన సమయం లో విద్యార్థుల విద్యాభివృద్ధికి నా సొంతంగా కొన్ని నిర్ణయాలు తీసుకొని కార్యక్రమాలకు రూపొందించి అమలు చేయడం వలన సత్ ఫలితాలు పొందామని, అదే తరహాలో ఐటీడీఏ పీవో గా బాధ్యతలు తీసుకున్న దగ్గర నుండి గిరిజన సంక్షేమాని కి నా వంతు సేవలు అందించాలని దృక్పథం తో ముఖ్యంగా గిరిజన విద్యపై ప్రత్యేక దృష్టి సారించానని, అందుకు గిరిజన విద్యను పునాది నుండి విద్యార్థులను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, మంచి ఫలితాలు వచ్చాయని అలాగే పదవ తరగతి అయిన తర్వాత గిరిజన విద్యార్థులు వారు అనుకున్నది సాధించడానికి వివిధ శాఖల అధికారులతో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం రూపొందించడం జరిగిందని దాంట్లో కూడా మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. అధికారుల అందరి పర్యవేక్షణ వలన ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాలు 100% సాధించడం జరిగిందని, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా మ్యూజియం రూపకల్పన చేయడానికి అందరూ అధికారులు, క్రింది స్థాయి సిబ్బంది సహకరించడం వలన మ్యూజియం సర్వ సుందరంగా తయారు చేయడం వలన రాష్ట్ర స్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు. ఇంత గుర్తింపు రావడానికి మనమందరం ప్రణాళిక ప్రకారము పనిచేయడం వలన సాధ్యమైందని అన్నారు. అలాగే కోయ భాష నేటితరం బాల బాలికలకు తెలియజేసే విధంగా కోయ భాషలోనే వివిధ కరపత్రాలు ప్రచురించడం జరిగిందని, ప్రస్తుతం మన ఐటీడీఏకు పూర్వ వైభవం వస్తున్నదని, ప్రస్తుతం గిరిజనుల సంక్షేమంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా సౌర గిరి జల వికాసం, రాజీవ్ యువ వికాసం, గిరిజన మహిళల కొరకు ఇసుక ర్యాంపుల నిర్వహణ వంటి పథకాలు ఐటిడిఏ ద్వారానే అమలవుతున్నాయని అన్నారు. ఈ సంవత్సరం గిరిజన విద్యపై ప్రత్యేక దృష్టి పెడతామని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ అనేది తప్పనిసరిగా పాఠశాలలో అమలు చేస్తున్నామని, ప్రతి గిరిజన సంక్షేమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల కు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ప్రతి పాఠశాలల్లో సాంస్కృతి సాంప్రదాయాల పరంగా అదనంగా ఒక పీరియడ్ నిర్వహించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రకాల గ్రూప్ శిక్షణ అందించడానికి ప్రయత్నిస్తున్నామని అలాగే వ్యవసాయం, హార్టికల్చర్ అభివృద్ధికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఇదే స్ఫూర్తితో అధికారులు సిబ్బంది అందరం కలిసి కట్టుగా మన ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించి గిరిజనులకు మన వంతు సహాయ సహకారాలు అందించి ఐటీడీఏకు మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.


అనంతరం యూనిట్ అధికారులు సిబ్బంది అందరి సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం పిఓను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి,ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఎస్ ఓ భాస్కర్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏవో సున్నం రాంబాబు, ఏటీడీవో అశోక్ కుమార్, ఏ సీఎంవో రమేష్, డిఎంహెచ్వో భాస్కర్ నాయక్, డి ఎం జి సి సమ్మయ్య, ఏడిఎంహెచ్వో చైతన్య, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ ఐటిడిఏ కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అరుదైన ఆపరేషన్ల కి నెలవుగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి.

- విరిగిన దవడకి శస్త్రచికిత్స చేసి అతికించిన వైద్యులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 27, సుమారు ఇరవై రోజుల కిందట పాల్వంచ మండలం లోని జగన్నాథపురం గ్రామ%శీ% నుండి చైతన్య ప్రకాష్ అనే వ్యక్తి తాపి పనులు చేస్తూ మూడవ అంతస్తు నుండి జారీ కింద పడగా దవడ బొక్క చితికి విరిగిపోయింది. తీవ్ర ఇబ్బందులతో పాల్వంచ ఆసుపత్రి కి రాగా డా వంశీ కృష్ణ పరిశీలించి ఆపరేషన్ చేసి విరిగిన దవడ బొక్కను శస్త్రచికిత్స చేసి ప్లేట్స్ పెట్టి అతికించి భవిష్యత్తులో నమలడానికి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో మంచి చికిత్స అందించారు. నేడు దవడకి పెట్టిన అర్చ్ బార్స్ తీసేసి పరీక్షించి ఇంటికి పంపించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంత మంచి చికిత్స చేసినందుకు చైతన్య పాల్వంచ వైద్యులకు,వైద్య సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపాడు. జిల్లాలో ఇటువంటి ఆపరేషన్ ప్రభుత్వ ఆసుపత్రి లో చేయడం అరుదు.సుమారు లక్ష రూపాయలు విలువైన ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసి రోగిపై భారం పడకుండా ఇతర ప్రాంతాల కు పంపకుండా స్థానికంగానే చికిత్స చేసిన వైద్యుడు డా వంశీ కృష్ణ , ఆసుపత్రి సూపరింటెండెంట్ డా రామ్ ప్రసాద్ , పాల్వంచ ఆసుపత్రి సిబ్బంది ని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు,జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్, డీసి హెచ్ ఎస్ రవి బాబు అభినందించారు.

# స్వయం సహాయక సంఘ సభ్యులకు ఇన్సూరెన్స్.

- నమోదు కార్యక్రమం ప్రారంభించిన విద్యాచందన డీఆర్డీఓ ,డీఆర్డీఏ.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 27,జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో, డి.ఆర్.డి.ఓ, డి.ఆర్.డి.ఏ ఎల్ డి ఎం ఎస్ బి ఐ వారి సమక్షంలో ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన ఇన్సురెన్స్ నమోదు కార్యక్రమాన్ని ఐ డి ఓ సి కలెక్టరేట్ నందు నిర్వహించడం జరిగింది. ముందుగా డి ఆర్ డి ఓ స్వయంగా సురక్ష భీమా యోజన క్రింద తన పాలసీని ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా నమోదు చేసుకొని కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, పాల్వంచ టేకులపల్లి
మండలాల నుండి స్వయం సహాయక సంఘ సభ్యులు వివో ఏ లు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఏ ఎస్ హెచ్ జి గ్రూప్ లలో ఉన్న ప్రతి మహిళ, వారి కుటుంబ సభ్యులు ఈ పాలసీలు నమోదు చేసుకోవాలని సూచించారు, ఎల్ డి ఎం పాలసీలను వివరించారు.ప్రధానమైన రెండు ఇన్సురెన్స్ కార్యక్రమాలు 1) ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన ఇన్సురెన్స్ (పీఎంఎస్బిఐ ) నందు సం// ప్రీమియం రూ.20/- ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా ఇన్సురెన్స్ (పీఎంజేబీ ) నందు సం// ప్రీమియం రూ.436/- సొమ్మును స్వయం సహాయక సంఘ సభ్యుల ఆధార్ వ్యక్తిగత బ్యాంకు పాస్ పుస్తకం ద్వారా ఇన్సురెన్స్ నమోదు చేసుకోవడం జరిగింది.
ఈ కార్యక్రమంలో హాజరైన 391 మంది స్వయం సహాయక సంఘ సభ్యులలో 79 మంది సభ్యులు
ముందుగానే ఇన్సురెన్స్ లో నమోదు అయ్యి ఉన్నందున మిగిలిన 661 మందికి ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన ఇన్సురెన్స్ నందు సం// ప్రీమియం రూ.20/-, చెల్లించి ప్రధాన మంత్రి జీవన్
జ్యోతి భీమా ఇన్సురెన్స్ నందు సం// ప్రీమియం రూ.436 /-, చెల్లించి పాలసీ నమోదు చేయటం
జరిగింది.ఈ కార్యక్రమంలో .ఎమ్ . విద్యాచందన డీఆర్డీఓ , డీఆర్డీఏ రామిరెడ్డి ఎల్డిఎం -ఎస్బిఐ, బి . నీలేష్ ఏ డి ఆర్ డి ఓ - సర్ఫ్ , సైదేష్ ఈడీఎం వివిధ బ్యాంకుల ప్రతినిధులు డిపిఎం లు,
హెడ్ క్వార్టర్ ఏపిఎం లు, 5 మండల ఏపీఎంలు సీసీలు వివోఏలు, (గ్రామ దీపికలు), వివో ఓబి మెంబర్లు, ఎఫ్ ఏ లు పాల్గొన్నారు.

# మదర్ తెరిసా డిగ్రీ కళాశాల విద్యార్థుల మార్కుల ప్రభంజనం.....




- కాకతీయ విశ్వ విద్యాలయం ప్రకటించిన ఆరవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో.
- స్థానిక భద్రాచలం మదర్ తెరిసా డిగ్రీ కాలేజ్ విద్యార్థులు అత్యంత ఉన్నతమైన ప్రతిభా కనపరిచి ఉత్తమ మార్కులు సాధించారు......

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 27,ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ప్రభాకర్, డైరెక్టర్ వెంకటరమణ, ప్రిన్సిపాల్ నాగేశ్వరావు , అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఏజెన్సీ విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యను అందిస్తూ ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతూ. అదే మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఉత్తమమైన ఫలితాలు సాధించామని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉన్నత విద్యావంతులుగా మారి ఉన్నత స్థానాలను అధిరోహించారని పేర్కొన్నారు.

# సింగరేణి సోలార్ విద్యుత్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల కు చట్టబద్ధ హక్కులు కనీస

- సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి.
- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో లేబర్ ఎన్ ఫోర్స్ మెంట్ సెంట్రల్ కొత్తగూడెం నల్లా శంకర్ కి వినతిపత్రం అందజేత.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 27,సింగరేణి వ్యాప్తంగా సింగరేణి సోలార్ విద్యుత్ ప్లాంట్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్లకు సెక్యూరిటీ గార్డులకు చట్టబద్ధ హక్కులు కల్పించాలని కనీస వేతనాలు అమలు చేయాలని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సింగరేణి సోలార్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు శుక్రవారం కొత్తగూడెం కేంద్ర కార్మిక శాఖ కార్యాలయంలో లేబర్ ఎన్ ఫోర్స్ మెంట్ ఆఫీసర్ (ఎల్ ఈ ఓ సెంట్రల్) నల్లా శంకర్ కి సోలార్ విద్యుత్ ప్లాన్ కాంట్రాక్ట్ కార్మికుల సంతకాల సేకరణ తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు అనుబంధ సింగరేణి సోలార్ విద్యుత్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం మణుగూరు ఏరియా ప్రధాన కార్యదర్శి చల్లా కాంతారావు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని సింగరేణి వ్యాప్తంగా సింగరేణి విద్యుత్ లలో అనేకమంది కాంటాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని వీరికి చట్టబద్ధ హక్కులు అమలు చేయడం లేదని కనీస వేతనాలు సంక్షేమ పథకాలు కూడా వర్తింప చేయడం లేదని కేంద్ర కార్మిక శాఖ సింగరేణి యాజమాన్యం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని తమను కూడా కాంట్రాక్ట్ కార్మికులు గా గుర్తించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కార్మిక శాఖ మంత్రివర్యులను కలిసిన కార్మిక సంఘ రాష్ట్ర నాయకులు


సి కె న్యూస్ జూన్ 27 హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:టిబిఎన్ఆర్ కేస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దారి పెల్లి చంద్ర పిలుపుమేరకు నూతనంగా ఎన్నుకోబడిన కార్మిక శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలవడానికి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు కార్మికుల సమస్య మీద మంత్రిగారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. లేబర్ అసిస్టెంట్ కమిషనర్ గంగాధరు ను కలుసుకున్నాము. అది తొందరలో మంత్రిగారితోటి పెద్ద ఎత్తున సిద్దిపేటలో సభ ఏర్పాటు చేయడానికి మంత్రి టైం తీసుకుంటానని అన్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెలిమెల రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి, రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య, రాష్ట్ర కార్యదర్శి తోట్ల పరిచరాములు, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దుబల శ్రీశైలం ,జనగామ జిల్లా అధ్యక్షులు తుది అంజయ్య, జిల్లా నాయకులు నారబోయిన రాజు,బాబు,జోజీ,సర్వర్ తదితరులు పాల్గొన్నారు.





సీ కే న్యూస్ శ్రీకాకుళం జిల్లా. టెక్కలి నియోజకవర్గం. సంతబొమ్మాలి మండలంలో. మూలపేట పోర్టు నిర్మాణ ప్రాంత సమీపంలో ఎగ్జామ్ మొ బిల్ పరిశ్రమ స్థాపనకు అనుకూలమైన స్థలాన్ని గుర్తించేందుకు అమెరికా ప్రతినిధులు బృందం శుక్రవారం నాడు పర్యటించింది. జై వేస్ట్ కార్డ్ గ్రోత్ వెంచర్స్
ఆ పర్సని టీ మేజర్ పలు ఇంజనీర్లు.
ఈ పరిశ్రమ కోసం1250. ఎకరాల స్థలం అవసరమని దీని విలువ సుమారు 83.500 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ ప్లాంట్లో పాలి ఇదిలిన్. పాలీప్రోపిలిన్
వంటి ఉత్పత్తులు చేయనున్నట్లు సమాచారం. పోర్టు నిర్మాణం. రోడ్డు రైల్వే లింకులు. పరిసర ప్రాంతాల భూములు వివరాలను బృందం పరిశీలించింది బృందం. టెక్కలి డివిజన్.. %=ఎశీ. వీ%. కృష్ణమూర్తి గారు వివరాలు అందించారు

# ఉద్యాన పంటలకు ప్రభుత్వం ఊతం



శ్రీకాకుళం జిల్లా సీ కే న్యూస్ :రాష్ట్రంలో ఉద్యాన పంటలకు ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తుందని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు. ఈ మేరకు పార్వతీపురంలో జీడిపప్పు పరిశ్రమను ప్రారంభించారు.
ఉద్యాన పంటలతో తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందవచ్చునన్నారు. మంత్రి గుమ్మడి సంధ్యా రాణి, తదితరులు పాల్గొన్నారు

# వ్యక్తిగతంగ బీసీలపై కుట్రలు తగవు



సీకే న్యూస్ వేములపల్లి జూన్ 27: గ్రామాలలో రాజకియంగ ఎదుగుతున్న బీసీలను చూడలేక రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని తెలియపరచడంతో కొంతమంది అగ్రకులాలకు చెందినవారు బీసీ కులాలపై పనిగట్టుకుని కుట్రలు చేస్తున్నారని వేములపల్లి నాయి బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు నాగవెల్లి మధు ఆరోపించారు దానికి ఉదాహరణ మొల్కపట్నం గ్రామంలో జరిగినటువంటి సంఘటన అని అన్నారు.శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం మొల్కపట్నం గ్రామస్తుడైనటువంటి పేరెల్లి నాగేష్, గ్రామంలోని స్థానిక మహిళకు వ్యక్తిగతంగ చిన్నపాటి తగువ జరిగితే దానిని కొంతమంది అగ్రకులాలకు చెందిన వారు రాజకియంగ నాగేష్ ఎదుగుదలను చూడలేక వేరే విధంగా చిత్రీకరించి కొన్ని పేపర్లలో వార్త రాపీయడం జరిగిందని అన్నారు.ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి నిరాధారణ ఆరోపణలు చేసి రాజకీయంగా ఎదగకుండా చేయాలని చూస్తే బీసీ సమాజమంతా ఒకటైతామని అన్నారు ఈ కార్యక్రమంలో నాగవెల్లి నగేష్,శంకర్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయించాలి....

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ
- ప్రతి ట్రాక్టర్ లోడ్ ఇసుకకు 200 రూపాయలు చెల్లించాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాపై సమీక్షించిన అదనపు కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -27:**పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా మండలాల వారీగా ఎక్కడి నుంచి ఇసుక తీసుకోవాలో ప్రభుత్వం నిర్ణయించి ఇసుక రీచ్ లను కేటాయించిందని అన్నారు.

మండలాల్లో ఎక్కడైనా ఇసుక తరలించే పాయింట్ అందుబాటులో ఉంటే ఆ వివరాలను తహసిల్దార్ అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు హౌజింగ్ శాఖ ఏఇ నుంచి ఏ సమయంలో ఎన్ని ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంటుందో వివరాలతో లేఖ అందించాలని అన్నారు.

ఏఇ అందించిన లేఖ ఆధారంగా తహసిల్దార్ కూపన్ జారీ చేస్తారని, కూపన్ తో 3 రోజులలో సంబంధిత మండలానికి కేటాయించిన ఇసుక రీచ్ నుంచి ఇసుక తెచ్చుకోవాల్సి ఉంటుందని, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంటాయని, స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ లు నిర్వహిస్తున్నామని, ప్రతి ట్రాక్టర్ లోడ్ ఇసుకకు 200 రూపాయలు తహసిల్దార్ కార్యాలయం వద్ద చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.

200 రూపాయలలో సగం వంద రూపాయలు మహిళా సంఘాలకు, 50 రూపాయలు స్థానిక గ్రామ పంచాయతీలకు, 50 రూపాయలు గ్రామీణ అభివృద్ధి శాఖకు వెళ్తాయని అన్నారు. ఉదయం 6.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక రీచ్ ల నుండి ఇసుక తరలించాల్సి ఉంటుందని అన్నారు.

అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కేటాయింపుపై అధికారులకు ఉన్న పలు సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు.

విపత్తు నిర్వహణకు అవసరమైన సామాగ్రి ఏర్పాటుకు చర్యలు:

విపత్తు నిర్వహణ కోసం అవసరమైన పరికరాలు అందుబాటులో పెట్టేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ అన్నారు. టార్చ్ లైట్, లైఫ్ జాకెట్, స్పీకర్ మైక్ సెట్స్, బోట్లు, జిప్ కవర్, గజ ఈతగాళ్ళకు ఎంత వరకు అందుబాటులో ఉన్నాయో పరిశీలించాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మండల స్థాయిలో విపత్తు నిర్వహణ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఆపద మిత్ర, గజ ఈతగాళ్ళతో రెగ్యులర్ గా టచ్ లో ఉండాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 24 సభ్యులతో కూడిన ఎన్.డి.ఆర్.ఎఫ్, 24 సభ్యులతో కూడిన ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను స్టేషన్ చేసి పెట్టామని అన్నారు.

ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా మైనింగ్ అధికారి సాయినాథ్, ఆర్డీవోలు నరసింహ రావు, ఎల్. రాజేందర్,డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, హౌజింగ్ ఏఇ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన తెలంగాణ ఉద్యమకారులు




**సికె న్యూస్ ప్రతినిధి** ఖమ్మం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తామన్న 250గజాల స్థలం ,10 లక్షలు ఇంటి నిర్మాణం కి ఆర్థిక సహాయం,ఉద్యమకారులకు పెన్షన్,హెల్త్ కార్డ్ లు తదితర హామీలను వెంటనే నెరవేర్చాలని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావొస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చడంలేదని నిరసిస్తూ వందలాది మంది తెలంగాణ ఉద్యమకారులతో ఖమ్మం లో ని స్థానిక మయూరి సెంటర్ నందు రాస్తారోకో నిర్వహించడం జరిగింది.సోనియా గాంధీ ఇచ్చిన 6 వ గ్యారెంటీ ని వెంటనే అమలు చేయాలని లేకపోతే వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా ఉద్యమకారులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ డా.కే. వి. కృష్ణారావు,జిల్లా అధ్యక్షుడు పసుపులేటి నాసరయ్య , అర్వపల్లి విద్యాసాగర్,పగడాల నరేందర్ ,లింగనబోయిన సతీష్,జడల వెంకటేశ్వర్లు,నెల్లూరి అచ్యుతరావు, బచ్చల పద్మా చారి,పాలకుర్తి కృష్ణ,ఎల్ హెచ్ పి ఎస్ చౌహాన్, సీపీఐ పార్టీ నాయకులు సింగ్ నరసింహారావు,మేకల శ్రీనివాస్ దేవిరెడ్డి విజయ్,గాదె లక్ష్మీనారాయణ,
ఎస్కే సైదా, సిహెచ్ సీతామహాలక్ష్మి, ఫోరం జిల్లా మహిళ అధ్యక్షురాలు రెడ్డబోయిన వరలక్ష్మి,తీగల సతీష్,పునుకుల కోటేశ్, బత్తిని మధు గౌడ్,బురాన్, అసిఫ్ అహ్మద్,కోడిరెక్క ఉమాశంకర్,నెమలికొండ వంశీ,చావ రమేష్,వాసీం ఖాన్,ఈదుల రాజేష్,బెల్లంకొండ చైతన్య,బాణోత్ రమేష్,దరిపల్లి వీరబాబు,బాలకృష్ణ,కొమ్ము కృష్ణ,కొరివి ధనలక్ష్మి, గ్లోరి,పోతురాజు రమ దేవి, మరియకుమారి,ఎస్ కె.నాగుల్ మీరా,రెడ్డి,అశోక్ సింగ్,గాజుల రవి,చల్లపల్లి అజయ్,అలవాల నాగేశ్వరరావు, మహంకాళి ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## సువార్త శాంతి ర్యాలీ నిర్వహణ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 27.** మానవాళి పరస్పరం సోదరాభావం కలిగి ఉండాలి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో ఫాదర్స్ మండల అధ్యక్షులు పారిశుద్ధరావు ఆధ్వర్యంలో గొంగళి సునీల్ కళాబృందంచే శుక్రవారం వలిగొండ పట్టణ కేంద్రంలోని పురవీధుల గుండా ఆయా ప్రాంతాల నుండి క్రైస్తవులు అంత కలిసి సువార్త శాంతి ర్యాలీ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ మానవళికి యేసే నిజమైన రక్షకుడని అని కొనియాడుతూ నిన్ను వలే నీ పొరుగు వారిని ప్రేమించాలని మాటను గుర్తుచేస్తూ అలా జీవించాలి అని సూచించారు ఈ కార్యక్రమంలో మండల ప్రాదర్స్ వేముల రవీందర్ బిస్నీస్ పాల్ ఆయా ప్రాంతాల క్రైస్తవులు ప్రజలు పాల్గొన్నారు

# వనమహోత్సవం సందర్భంగా మొక్కల పంపిణీ

- కావాలని ఆసక్తి గల రైతులు సంప్రదించండి మండల అధికారులను
- కేశంపేట మండలంలో కలెక్టర్ ఆదేశాలతో వ్యవసాయ శాఖ చర్యలు



**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 27:**జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు కేశంపేట మండలంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల పొలాల్లోని గట్లు, బావుల వద్ద ఉన్న ఖాళీ స్థలాల్లో వృక్షారోపణ చేపట్టనున్నారు.ప్రత్యేకంగా కొబ్బరి, మామిడి, జామ, ఆయిల్‌పామ్ వంటి వాణిజ్యపరమైన మొక్కలు నాటి రైతులకు ఆర్థిక లాభాలు అందించాలన్నదే లక్ష్యంగా కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ చర్యలో భాగంగా మొక్కలు నాటేందుకు ఆసక్తి కలిగిన రైతులు తమ వివరాలతో పాటు పత్రాలను సమర్పించాలని అధికారుల సూచన.

**రైతులు సమర్పించవలసిన పత్రాలు ఇవే...**

1. పొలం పాస్ బుక్
2. బ్యాంక్ అకౌంట్ వివరాలు
3. ఆధార్ కార్డు ప్రతి
4. జాబ్ కార్డు (ఉన్నట్లయితే)

రైతులు మండల వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి మిగతా వివరాలు తెలుసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఇది ఒక మంచి అవకాశంగా భావించి పెద్ద సంఖ్యలో రైతులు ముందుకు రావాలని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని వారు కోరుతున్నారు.

# గతంలో ఉండే హద్దురాలను తొలగించి దౌర్జన్యం చేస్తున్న వారిపై కఠిన చర్య తీసుకోవాలి.

**బాధితులు జోగు శంకరయ్య అంజయ్య.**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 27.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గొల్లపల్లి గ్రామంలో జోగు చంద్రమ్మ కుమారులైనజోగు శంకరయ్య అంజయ్య మీడియాతో మాట్లాడుతూ.

వ్యవసాయ పట్టా భూమి 2014 సంవత్సరంలో సర్వే నంబరు 339 లో ఇద్దరికీ కలిపి ఆరు ఎకరాల 24 గంటల భూమి పట్టా కలదు ఇట్టి భూమికి హద్దులుగా గత 40 సంవత్సరాల క్రితం బండలు నాటి ఉన్నవి ఇట్టి బండలను కొందరు వ్యక్తులు బోయ శ్రీనివా సు బోయ బాబు మరియు బూడిదయాదయ్య లు అక్రమంగా మా పట్టా భూమిలోకి చొరబడి హద్దులుగా ఉన్న బండలను ధ్వంసం చేసి తరి పొలంలో కూడా బండలు పడవేసి కంప వేసిన ఇదేమిటని ప్రశ్నించగా పట్టాదారుడైన జోగు శంకరయ్య గారిని చంపుతామని బెదిరిస్తున్నారు.

శంకరయ్య భార్యను అమ్మగారిని కూడా నానా బూతులు తిడుతూ వాళ్ల ఇష్టం వచ్చిన బూతులు తిడుతూ బెదిరిస్తున్నారు,మీరు ఈ ఊరిలో ఉండవద్దని చంపుతామని మారణాయుధాలతో బెదిరిస్తున్నారు, బోయ బాబు వైఫ్ ఆఫ్ లావణ్య కు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయ్యిందని ముగ్గు పోయించడానికి హద్దులు తీసివేసినామని ఇంటి నిర్మాణాన్ని మా పట్టా భూమిలో నిర్మిస్తామని అక్రమంగా బెదిరిస్తూ ఊరి వీధులు సంచరిస్తున్నారు, మాకు మా కుటుంబ సభ్యులకు ప్రాణహా ఉన్నదని పలుమార్లు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన పరిష్కారము దొరకలేదు,ఇకనైనా వారిపై చట్ట



ప్రకారము చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయగలరని పత్రికా ముఖంగా తమ గోడును తెలుగు పోసుకుంటూ మాట్లాడినారు, గతంలో భూమి సర్వే చేసి పంచనామా కూడా చేసినారు గతంలో ఉన్న హద్దులు ఏ విధంగా ఉన్నాయో ఆ విధంగానే ఉండాలని మీడియా ద్వారా మేము కోరుకుంటున్నాము మేము చట్టాన్ని గౌరవిస్తాము, దయచేసి హద్దులు సరిచేయాలని , రెవెన్యూ డిపార్ట్మెంట్ ని, పోలీస్ సిబ్బంది స్పందించగలరని మీడియా ద్వారా తెలియజేస్తూ మాట్లాడినారు,

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత నిరుపేదలకు వరం లాంటిది సీఎం రిలీఫ్ ఫండ్.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 27.** నిరుపేదలకు వరం లాంటిది. డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో బుర్ర శ్రీశైలం కు 60000 వేల రూపాయలు చెక్కును డిసిసి ఉపాధ్యక్షులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ ఉపాధ్యక్షులు బండారు మైపాల్ రెడ్డి దామెర అంజయ్య బత్తిని వెంకటేష్



రెబాస్ నరేష్ క్యాదరి నరేష్ కసిర బోయిన మహేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి:బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి



**సీకే న్యూస్ వేములపల్లి జూన్ 27:**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిరుమళ్ళ గోపి ముదిరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, ఉన్నత పాఠశాలలో సందర్శించి మధ్యాహ్న భోజనం, పాఠశాలల సౌకర్యాలపై ఆరా తీశారు.

అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. మధ్యాహ్నం భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలన్నారు. పాఠశాలల సమస్యలపై ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్టవిక్రమ్, నక్క శ్రీధర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఏడాది ప్రభుత్వ పాలనపై మంత్రి అచ్చెన్న ఆరా

- సామాన్యుడి మనోభావాన్ని తెలుసుకున్న మంత్రి అచ్చెన్న
- టీ దుకాణ యజమానితో ముచ్చటించిన అచ్చెన్న



**సీకే న్యూస్:**సామాన్యుడి మనోభావాలు తెలుసుకోవాలన్న ఆలోచనతో మన్యం జిల్లా పార్వతీపురం పర్యటన సందర్భంగా గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు తిరుగు ప్రయాణంలో బూర్జమండలం, మదనాపురం కూడలి వద్ద టీ దుకాణంలో సామాన్యులతో
మాట్లాడారు. మంత్రి హోదాను మరిచి సామాన్య వినియోగ దారుడిగా టీ దుకాణం వద్ద కూర్చున్న మంత్రి అచ్చెన్న టీదుకాణం వద్ద టీ తాగుతూ యజమానితో మాటా మంతి కలిపారు. ఆయన జీవన విదానాన్ని అడిగి తెలుసుకున్న అచ్చెన్న కు అతని మనోభావాన్ని కూడా తెలుసుకోవాలన్న ఆలోచన మనసులో మెదిలింది. దీనితో మాటా మంతి కొనసాగిస్తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన అందిస్తున్న సంక్షేమం అభివృద్ధిపై మంత్రి ఆరా తీశారు. టీ దుకాణం యజమాని ఏడాది పాలనపై తన మనోగతాన్ని తెలుపుతూ కూటమి ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తపరిచాడు.

## జూలై 12 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఎంబీసి నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి.....

**జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జ్యోతి**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -27:**జూలై 12 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఆసక్తి , అర్హత గల ఎంబీసి నిరుద్యోగ యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంబీసీ నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమం (4) రోజుల పాటు హైదరాబాద్ లో అందించడం జరుగు తుందని, శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజన సదుపాయం, ట్రావెలింగ్ అలవెన్సు, వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు.

అభ్యర్థులకు 21 నుంచి 30 సంవత్సరాల వరకు వయస్సు ఉండాలని, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలని, ఎంబిసి 36 కులాల వారికి మాత్రమే ఈ శిక్షణా కార్యక్రమం ఇవ్వనున్నట్లు, వీరి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల వరకు ఉండాలని అన్నారు.

ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జూలై 12 లోపు %స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు ఫారానికి

ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రం, విద్యార్హత సర్టిఫికెట్లను జత చేసి ఖమ్మం కలెక్టరేట్ లో ఉన్న బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జూలై 14 లోపు సమర్పించాలని, నిరుద్యోగ ఎంబీసీ యువతీ, యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 27. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో లబ్ధిదారులు బుడ్డ బాలయ్య ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి పాల్గొని శుక్రవారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుండి నిరుపేదలకు ఒక్క ఇల్లు ఇవ్వలేని ప్రభుత్వమని మళ్ళీ ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదవారికి ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని ఇది గమనించాలని మాట్లాడినారు,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ ఉపధ్యక్షులు బండారు మైపాల్ రెడ్డి బుర్ర శ్రీశైలం దామర అంజయ్య బత్తిని వెంకటేష్ రెబాస్ నరేష్ కేదరి నరేష్ కసిర బోయిన మహేష్ పాల్గొన్నారు.ద

## హత్య కేసు కొట్టేసిన జిల్లా కోర్టు

నిందితుని తరపు న్యాయవాదిగా పూన మానన



సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం నగరంలో 2023లో నంచలనంగా మారిన హత్యకేసులో ఖమ్మం ఫ్యామిలీ కోర్టు తన తీర్పు వెలువరించింది.

ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మొక్క కోటయ్య పై నేరం రుజువు కానందున కోర్టు అతనిని నిర్దోషిగా తీర్పు చెప్పింది. వివరాల్లోకి వెళితే ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడుకు చెందిన రేణుకకు, నేలకొండపల్లి మండలం మొక్క కోటయ్యతో వివాహం జరిగింది. వీరిరువురూ ఖమ్మం నగరం మామిళ్లగూడెంలో నివాసం ఉంటున్నారు. రేణుకకు తల్లి గారి నుంచి పసుపు కుంకుమల కింద కొంత ఆస్థి సంక్రమించింది. ఈ ఆస్థికి సంబంధించి కొంత వివాదం ఉందని, దాని కారణంగానే తన అక్కను మొక్క కోటయ్య ఉరివేసి చంపాడని ఆరోపిస్తూ రేణుక తమ్ముడు సిలివేరు అబ్బులయ్య టూ టౌన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణ సందర్భంగా కోర్టు పలువురు సాక్షులను విచారించింది. ప్రాసిక్యూషన్ కేసును రుజువు చేయకపోవడంతో, నిందితుడు నిర్దోషి అని ఫ్యామిలీ కోర్టు న్యాయాధికారి తీర్పు చెప్పారు. నిందితుని తరపు న్యాయవాదిగా పూన మానన వ్యవహరించారు. చిన్న వయసులో హత్య కేసును వాదించి తన ప్రతిభ కనబరిచినందుకు పలువురు సీనియర్ న్యాయవాదులు పూన మాననను అభినందించారు.

## కంచనపెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 27. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమం గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి ఉపాధ్యక్షులు సాదు మల్లారెడ్డి సమక్షంలో నిర్మాణానికి ముగ్గు పోయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జక్క రాజేందర్రెడ్డి బద్దం బుచ్చిరెడ్డి ఎలిమినేటి నర్సిరెడ్డి పాశం భూపాల్ రెడ్డి పీసరి కృష్ణారెడ్డి పీసరి అశోక రెడ్డి పన్నాల మల్లారెడ్డి ఎడమ నరసింహారెడ్డి మామిడి మల్లారెడ్డి సెక్రెటరీ సరిత పాల్గొని మాధవ్ నగర్ లో పాశం బంగారు రెడ్డి ఇందిరామా ఇల్లు నిర్మాణానికి ముగ్గు పోయడం జరిగింది గ్రామపంచాయతీ సిబ్బంది కౌసల్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.25 వేలు విరాళం



గంజికుంట్ల వెంకన్నను ఎస్సై సన్మానం

సి కె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం, చెన్నారం గ్రామంలో భద్రత పరిరక్షణలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రముఖ దినపత్రిక ప్రజావేదిక సీఈఓ గంజికుంట్ల వెంకన్న రూ.25,000 విరాళాన్ని అందించారు. తానే స్వయంగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఈ మొత్తాన్ని ఎస్ఐ పి. సంతోష్‌కు అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్సై పి. సంతోష్ మాట్లాడుతూ, "గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాలు కీలకంగా మారాయి. ఇవి నేరాల నివారణకు తోడ్పడతాయి. ఒక సీసీ కెమెరా వంద మంది కానిస్టేబుళ్ల పని చేస్తోంది. ఇది ఏడాది పొడవునా, 24 గంటలూ నిఘా చేస్తూ ప్రజల రక్షణలో భాగస్వామ్యమవుతోంది," అని తెలిపారు.

అంతేకాకుండా, "వెంకన్న లాంటి వారు ముందుకు రావడం అనందకరం. ప్రతి ఒక్కరూ తమ గ్రామ భద్రత కోసం ఈ విధంగా చొరవ చూపాలని కోరుతున్నాను" అని ఎస్ఐ పి. సంతోష్ పిలుపునిచ్చారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం ఇచ్చిన గంజికుంట్ల వెంకన్నను ఎస్సై ఘనంగా సన్మానించారు. గ్రామ భద్రతపై ఆయన చూపిన చొరవ ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎస్కే ఖాసీం, చెన్నారం పీఏసీఎస్ చైర్మన్ చింతనిప్పు సైదులు, మాజీ సర్పంచ్ ఎస్కే మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు కూడా గంజికుంట్ల వెంకన్నను అభినందించారు.

## తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలి...



తెలంగాణ ప్రజానాట్యమండలి...

ఎల్బీనగర్, జూన్ 27, సి కే న్యూస్ రంగారెడ్డి జిల్లా సమితి సమావేశం అబ్దుల్లాపూర్మెట్ మండల్ రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 2 సిపిఐ ఆఫీస్ లో శుక్రవారం రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ముచ్చపోతు రాము అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, ప్రజానాట్యమండలి జిల్లా ఇంచార్జ్ ముత్యాల యాదిరెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ మండల సహాయ కార్యదర్శి అజ్మీర్ హర్సింగ్ నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి డి. వేణుగోపాల చారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పల్లె నరసింహ మాట్లాడుతూ.. సమగ్ర సాంస్కృతిక విధానం ప్రకటించాలని రాష్ట్రస్థాయి కళాకారుల సదస్సు జరుగుతుందని పల్లె నరసింహ తెలిపారు. ఈనెల 30న జరిగే సదస్సులో కవులు కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఉద్యమ కళాకారులకు సారథిలో ఉద్యోగాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిల్లల చదువులకు ప్రయాణాల్లో రాయితీలు ప్రకటించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కళాకారులకు కోట ఇవ్వాలని క్రీడాకారుల మాదిరిగా కళాకారులకు సముచిత స్థానం కల్పించాలని, ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా కళాకారుల తీర్మానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రేపు 30న జరిగే సదస్సులో రంగారెడ్డి జిల్లా కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముత్యాల యాది రెడ్డి మాట్లాడుతూ.. కళాకారులు తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధమ పాత్ర పోషించారని భారత కమ్యూనిస్టు పార్టీ ఏ పోరాటంలో నైనా కళాకారుల పాత్ర ముందుంటుందని ప్రజా నాయకుడు ఏ మీటింగ్ పెట్టి మాట్లాడాలన్నా ముందుగా కళాకారులు తమ పాటలతో ప్రజలను ఉర్రూతలూగించి కూర్చోబెట్టిన తర్వాతే నాయకుని ప్రసంగం ఉంటుందని కొనియాడారు. తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారులకు ఎల్లవేళలా వారికి సంబంధించిన డప్పులు, బట్టలు, చీరలు, గజ్జలు రకరకాల వస్తువులు తీసుకోవడానికి తీసుకోవడానికి ప్రజానాట్యమండలి ఇన్చార్జిగా నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పగడాల మహేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు డి భాస్కర్, కోలాట బృందం నాయకులు అడిమాయ్య, శ్రీకాంత్, సావిత్రి, మంగ, శైలజ, మల్లేష్, కళాకారులు, కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా ముందుకు రావాలి

**-పల్లెల్లో పర్యటిస్తూ, ప్రజలతో మమేకమైతూ...**
**-ఊరు అభివృద్ధి చెందాలంటే అందరూ కలిసికట్టుగా ఉండాలి...**
**-అభివృద్ధి విషయంలో అన్ని పార్టీలు ఒక్కటే...**
**-ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



చౌటుప్పల్. సి కే న్యూస్ గ్రామాలలో చేసే అభివృద్ధి శాశ్వతంగా ఉండాలంటే గ్రామస్తులందరూ ఏకతాటి పైకి వచ్చి ఒకరినొకరు సహకరించుకుంటూ,కలిసి కట్టుగా ముందుకు వస్తే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఉదయాన్నే ఎమ్మెల్యే మర్రిగూడెం మండలం ఎర్రగండ్ల పల్లి గ్రామానికి చేరుకొని గ్రామం మొత్తం కలియతిరిగారు.కరెంటు లూస్ లైన్స్ గృహాలకు దగ్గరగా ఉండడంతో వాటిని వెంటనే మార్చాలని ఏ.ఈ కి చెప్పారు.గ్రామాలలో పెరిగిన రద్దీని దృష్టిలో పెట్టుకొని రోడ్లు,డ్రైనేజీ కరెంట్ పోల్స్, కరెంటు లైన్స్,త్రాగునీటి పైపు లైన్ లను శాస్త్రీయంగా పకడ్బందీగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామీణ వాతావరణం ఉట్టి పడాలంటే గ్రామంలో గ్రామ పరిసరాలలో వీలైనన్ని మొక్కల్ని నాటాలన్నారు.గల్లి గల్లి కాలి నడకన తిరుగుతూ ఎటువంటి సమస్యలు ఉన్నాయో ప్రజలని అడిగి తెలుసుకున్నారు.మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరు కానీ నిరుపేదల ఇళ్లలోకి వెళ్లి రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు.గ్రామ నక్షను ముందు పెట్టుకొని అన్ని కాలనీలలో చుక్క మురుగునీరు నిలవకుండా డ్రైనేజీ సిస్టంని అభివృద్ధి చేయాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు.ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చే బాధ్యత తనదని గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు వచ్చి ఒకరినొకరు సహకరించుకుని గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధికి పార్టీలకు సంబంధం లేదని అభివృద్ధి విషయంలో అన్ని పార్టీలు కలిసి రావాల్సిందేనని అన్నారు.గ్రామం శాశ్వతమైనదని ఎన్నో తరాలు ఇక్కడ జీవించాయని ఇంకెన్నో తరాలు జీవించాల్సిన గ్రామాన్ని కలిసికట్టుగా అభివృద్ధి పరుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల ముఖ్య నాయకులు, ఎర్రగండ్లపల్లి గ్రామ ముఖ్య నాయకులు, గ్రామస్తులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేదవాడి సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుంది



గీసుకొండ మండలం సి కే న్యూస్

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాంలి

గీసుకొండ మండలం కొనయమాకుల మరియు మచ్చాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి

గురువారం గీసుగోండ మండలం కొనయామకుల మరియు మచ్చాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. అనంతరం మచ్చాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రభుత్వం సూచించిన నిబంధనాల మేరకు ఇందిరమ్మ ఇండ్లనునిర్మించుకోవాలని,అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. అలాగె కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉచిత ఇసుకను పంపిణీ చేస్తున్నామని, పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుందని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు

# అటు కొడుకు.. ఇటు కుమార్తె.. మధ్యలో కేసీఆర్.. కారు స్టీరింగ్ ఎవరి చేతిలో?




బీఆర్ఎస్ లో ఏదో బయటకు కనపడని రాజకీయం నడుస్తుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితల మధ్య అంతర్గత వార్ నడుస్తున్నట్లే కనిపిస్తుంది. అన్న నాయకత్వాన్ని కవిత అంగీకరించినట్లు కనిపించడం లేదు. అందుకోసమే తెలంగాణ జాగృతి సంస్థను తిరిగి యాక్టివ్ చేశారు. అన్నివిభాగాలను నియమించారు. తానే జాగృతి చీఫ్ అని ప్రకటించుకున్న కవిత తనంతట తానే కార్యక్రమాలను డిజైన్ చేసుకుంటున్నారు. కేసీఆర్ కు లేఖ బహిర్గతమయినప్పుడు, కేటీఆర్ పై ఆఫ్ ది రికార్డులో కవిత కేటీఆర్ పైవిమర్శలు చేసినప్పుడు ఆయన హైదరాబాద్ లో లేరు. విదేశాల్లో ఉన్నారు. విదేశాల నుంచి వచ్చిన కేటీఆర్ కవిత వ్యాఖ్యలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు కాని దూరం మాత్రం పెరిగినట్లు కనిపిస్తుంది.

**ఒకరికొకరు ఎదురుపడకుండా...**

ఈ నెల 11న కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ఎదుటకు విచారణకు వస్తున్న సందర్భంలో కవిత ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు వెళ్లారు. అక్కడ కవిత ఉందనేమో తెలియదు కానీ కేటీఆర్ మాత్రం నాడు ఫామ్ హౌస్ కు వెళ్లలేదు. కేసీఆర్ వెంట కమిషన్ ఎదుటకు కూడా కేటీఆర్ వెళ్లలేదు. మరొకవైపు కేటీఆర్ ను ఫార్ములా ఈరేసు కేసులో ఈనెల 16వ తేదీన ఏసీబీ అధికారులు విచారణకు పిలిచినప్పుడు అందరు నేతలు కేటీఆర్ వద్దకు వచ్చారు. అయితే ఆరోజు కవిత జగిత్యాల పర్యటనకు వెళ్లడం కూడా ఇద్దరి మధ్య దూరం కొనసాగుతుందన్న విషయం కనపడుతుంది. ఎందుకంటే కేటీఆర్ తనను అరెస్ట్ చేయవచ్చని నాడు చేసిన వ్యాఖ్యలతో బీఆర్ఎస్ నేతలందరూ వచ్చినా కవిత మాత్రం రాకపోవడం పార్టీలోచర్చనీయాంశమైంది.

**సొంత కార్యక్రమాలతో కవిత...**

దీనికి తోడు కల్వకుంట్ల కవిత గత కొన్ని రోజుల నుంచి తెలంగాణ భవన్ కు దూరంగానే ఉంటున్నారు. పైగా కేసీఆర్ నుకమిషన్ విచారణకు పిలిచిందని ఇందిరాపార్కు వద్ద ధర్నా చేస్తే బీఆర్ఎస్ నేతలు ఎవరూ అక్కడకు హాజరు కాలేదు. ఇప్పుడు కవిత ఏకంగా తనంతట తాను సొంతంగా కార్యక్రమాలను డిజైన్ చేసుకుంటూ పిలుపునిస్తుండటం చర్చనీయాంశమైంది. బీసీల రిజర్వేషన్లపై పోరాటానికి కవిత సిద్ధమయ్యారు. జులై 17వ తేదీన రైల్ రోకోకు పిలుపు నిచ్చారు. అంతే కాదు అవసరమైతే ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తామని కూడా తెలిపారు. ఇలా మరొక వైపు కేసీఆర్ రైతులకు అనుకూలంగా కొన్ని ఆందోళన కార్యక్రమాలు చేయాలని కార్యక్రమాలకు పిలుపు నిచ్చారు. ఇందుకోసం కేటీఆర్ పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నారు.

**కేటీఆర్ కార్యక్రమాలు మరొకవైపు...**

ఇలా అన్న కేటీఆర్ ఒక వైపు వేరేలా కార్యక్రమాలను రూపొందించుకుంటుంటే...మరొకవైపు సోదరి కవిత మరొక అంశాన్ని తీసుకుని జనంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇద్దరివీ వేర్వేరు దారులన్నది స్పష్టంగా తెలుస్తోంది. తాను కేసీఆర్ నాయకత్వాన్ని తప్పించి మరొకరి నాయకత్వాన్ని అంగీకరించబోనని కవిత తేల్చి చెబుతుండగా, కేటీఆర్ మాత్రం కవిత కార్యక్రమాలకు ఎవరూ వెళ్లవద్దంటూ బీఆర్ఎస్ నేతలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో జోక్యం చేసుకోవాల్సిన కేసీఆర్ మాత్రం ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు. ఇలా అన్నా చెల్లెళ్లు కారు స్టీరింగ్ ను చెరొక చేతుల్లోకి తీసుకోవడంతో అది ఎటువైపు పయనిస్తుందన్నది క్యాడర్ లో మాత్రం అయోమయం నెలకొంది. మొత్తం మీద బీఆర్ఎస్ లో ఏదో జరుగుతుంది. అది కేసీఆర్ కు తెలిసి జరుగుతుందా? తెలియక జరుగుతుందా? అన్నది మాత్రం భవిష్యత్ లో తేలనుంది.

# ఇదేమి వేట చెల్లీ... ఇంత సాధింపులయితే ఎలా తల్లీ?

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తనకు తాను ఏమనుకుంటుందో తెలియదు. వైఎస్ లెగసీ తనకే ఉందన్న భ్రమలో ఆమె ఉన్నట్లు కనపడుతుంది. అన్నపై పోరాటం చేయవచ్చు. ఇరువురి పార్టీలు వేరు కాబట్టి ఎవరూ వ్యతిరేకించరు. కానీ అదే పనిగా అధికార పార్టీ కంటే ఎక్కువగా సోదరుడిపైనా, ఆ పార్టీ పైన విమర్శలు చేస్తుండటం చూస్తే వైఎస్ షర్మిలలో ఫ్రస్టేషన్ పీక్స్ కు చేరకున్నట్లు కనిపిస్తుంది. ఏ చిన్న అవకాశాన్ని కూడా షర్మిల వదిలిపెట్టడం లేదు. బహుశ అధికార పార్టీ కంటే ఎక్కువగానే విమర్శలు చేస్తుండటం కొంత ఏవగింపుగా మారింది. కేవలం వైసీపీ అభిమానులకు మాత్రమే కాదు. కాంగ్రెస్ పార్టీలోని నేతలు, వైఎస్ తో సంబంధమున్న ముఖ్యమైన సీనియర్ నేతలు సయితం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**ఆస్తుల వివాదాలే కారణమని...**

ప్రజాసమస్యలపై పోరాటం చేసి ప్రజల్లోకి వెళ్లాలి. సోదరుడిని ఓడించాలంటే ఇది మార్గం కాదని వైఎస్ షర్మిలకు సన్నిహితులు, కుటుంబ సభ్యులు ఎవరు చెప్పినా ఆమె ఏకైక లక్ష్యం. జగన్ తిరిగి ముఖ్యమంత్రి కాకూడదనేలా అనిపిస్తుందని వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలోని కొందరు చేస్తున్న వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆస్తుల వివాదాలే ఈ కక్ష్య లకు కారణం కావచ్చు. ఆస్తి పంచి ఇవ్వకపోవడం జగన్ తప్పు కావచ్చు. అయితే అది కుటుంబ పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి, సన్నిహితులు, బంధువుల మధ్య రాజీ కుదుర్చుకోవాల్సిన అన్నా చెల్లెళ్లు ఇద్దరూ ఆగర్భ శత్రువులుగా మారారని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

**సొంత ప్రయోజనాలకోసమేనంటూ...**

ఇక్కడ ఉన్న వీరు కొట్లాడుకుంటూ, వీధి పోరాటాలు చేసుకుంటుంటే కొందరు ఆనందపడవచ్చేమో కానీ పైలోకంలో ఉన్న వైఎస్ ఆత్మ మాత్రం శాంతించిందనే అంటున్నారు. అసలు అధికార పార్టీ తప్పొప్పులను అప్పుడప్పుడు ప్రస్తావిస్తున్నప్పటికీ జగన్ విషయాన్ని పట్టుకుని లాగుతుండటంతో సొంత పార్టీలోనే అసమ్మతి గ్రూపులు బయలుదేరాయి. వైఎఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వచ్చింది సొంత ప్రయోజనాలు కోసమే కాని, పార్టీ బలోపేతం చేయడం కోసం కాదని పార్టీలో ని ముఖ్యనేతలే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. సుంకర పద్మశ్రీ వంటి వారు అయితే ఏకంగా జిల్లాల్లో షర్మిలకు వ్యతిరేకంగా సభలు పెట్టి కార్యకర్తలను ఏకం చేసే పనిలో ఉన్నారు.

**జగన్ పై తీవ్ర విమర్శలు...**

ఇప్పుడు వైఎస్ షర్మిల జగన్ పర్యటనలకు అనుమతి ఇవ్వవద్దంటూ ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. జగన్ ను జైల్లో పెట్టాలని కోరడం కూడా ఆమె కసికి తార్కాణమని చెప్పాలి. వివేకా ను చంపి సునీత మీద నెట్టేసినోళ్ళకు, సింగయ్యను తొక్కి చంపి %అూ×% గ్రాఫిక్స్ అనడం ఒక లెక్కనా ? అంటూ వైఎస్ షర్మిల ప్రశ్నించారు. వివేకా హత్య విషయంలో సీబీఐ అన్ని ఆధారాలు చూపుతుంటే సునీత చంపింది అనేటోళ్లకు..టైర్ల కింద తొక్కి గ్రాఫిక్స్ అనక ఏమంటారు ? అని వైఎస్ షర్మిల నిలదీశారు. ఇలా జగన్ వెంటాడమే పనిగా పెట్టుకున్నట్లుందని సొంత పార్టీ నేతలే పార్టీ హైకమాండ్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. హైకమాండ్ కూడా వైఎస్ షర్మిలను పీసీసీ చీఫ్ గా కొనసాగించడంపై పునరాలోచనలో పడినట్లు సీనియర్ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. షర్మిల కంటే చింతామోహన్, హర్షకుమార్ లాంటి నేతలు ఎక్కువగా అధికార పార్టీ నిర్ణయాలను తప్పుపడుతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# యనమలను ఎవరూ పట్టించుకోవడం లేదా? ఎందుకీ పరిస్థితి?



సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు గుర్తింపు లేదని మదన పడుతున్నారా? ఎన్నికల్లో పోటీకి దూరమంటూ గతంలో ప్రకటించిన యనమల పార్టీలో అధికారంలో ఉండటంతో యాక్టివ్ గా ఉండాలని అనుకుంటున్నారు. తన సహచరులైన సీనియర్ నేతలు అశోక్ గజపతిరాజు, కేఈ కృష్ణమూర్తి వంటివారు అస్త్ర సన్యాసం చేసి తమ బాధ్యతలను వారసులకు అప్పగించినా యనమల మాత్రం క్రియాశీలంగానే ఉండాలని కోరుకుంటున్నారని ఆయన అనుచరులు అంటున్నారు. దీంతో నిత్యం వార్తల్లో నిలిచేలా ఆయన ప్రకటనలు చేస్తున్నారు. అధినేత దృష్టిలో పడేందుకు ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, సీనియర్ నేత యనమలకు మంచి సంబంధాలే ఉన్నాయి. అయితే 2004 ఎన్నికల్లో ఓటమి తర్వాత ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండిపోయిన యనమల తన స్థానంలో వరుసకు సోదరుడైన యనమల క్రిష్ణుడిని ప్రోత్సహించారు. అయితే ఆయన వరుసగా మూడుసార్లు ఓడిపోవడంతో గత ఎన్నికల్లో యనమల కుమార్తె దివ్యను బరిలోకి దింపారు. ఈ సారి యనమల సీనియార్టీ, పార్టీ హవా కలిసొచ్చి దివ్య సునాయాశంగా గెలిచారు. అలా తుని నియోజకవర్గంలో 20 ఏళ్ల తర్వాత జెండా ఎగరేసిన యనమల తనకు కూడా పదవి ఉంటే బాగుంటుందని పార్టీకి సంకేతాలిస్తున్నారు.

2014లో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికై ఆ తర్వాత మంత్రి పదవి చేపట్టారు. ఆరు నెలల క్రితం యనమల ఎమ్మెల్సీ పదవీకాలం పూర్తి కావడంతో ఆయన మాజీ అయ్యారు. పార్టీ అధికారంలో ఉండటంతో ఆయనకు మరోమారు రెన్యువల్ ఉంటుందని భావించారు. అయితే ఆశావహులు ఎక్కువగా ఉండటం, పొత్తు ధర్మం వల్ల యనమలకు పొడిగింపు ఇవ్వలేదని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో యనమల కొంత అసంతృప్తికి లోనయ్యారని ప్రచారం జరిగింది. అయితే పార్టీ నాయకత్వం ఆయనకు సర్దిచెప్పడంతో అలక మూన్నాళ్లకే ముగిసిందని అంటున్నారు. అయితే ఆ సమయంలో తనకు రాజ్యసభకు వెళ్లాలనే ఆలోచన ఉందన్న విషయాన్ని యనమల పార్టీకి నివేదించారు. దీనిపై అధినేత నుంచి ఎలాంటి స్పందన రాలేదంటున్నారు.

దీంతో వయసు ఎక్కువగా ఉండటం వల్ల అధినేత చంద్రబాబు తనను పట్టించుకోవడం లేదని భావిస్తున్న యనమల ఇటీవల స్పీడు పెంచారు. నలభైయేళ్ల పొలిటికల్ కెరీర్ లో ఎప్పుడూ లేని విధంగా ఆయన చేస్తున్న ప్రకటనలు చర్చనీయాంశమవుతున్నాయి. వైసీపీ అంటే ఏ ఒక్కరికీ పని చేయొద్దని యనమల ఇటీవల చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు తన సొంత నియోజకవర్గం తునిలో కుమార్తె దివ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ యనమలే యాక్టివ్ గా తిరుగుతున్నారు. పార్టీ పరమైన నిర్ణయాలతోపాటు అభివృద్ధి పనులను ఆయనే పర్యవేక్షిస్తున్నారని అంటున్నారు. తాను ఇంత యాక్టివ్గా ఉన్న అధిష్టానం పట్టించుకోవడం లేదన్న ఆవేదన ఆయనలో కనిపిస్తోందని యనమల అనుచరులు చెబుతున్నారు.మీడియా సైతం యనమలకు సరైన ప్రచారం ఇవ్వడం లేదని యనమల అనుచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ నేత అన్న కారణం తప్ప, యనమలకు ఏ ప్రొటోకాల్ లేకపోవడం వల్ల ఆయనకు తగిన గౌరవం లభించడం లేదన్న చర్చ జరుగుతోంది. పార్టీ అధికారంలో ఉండగా సీనియర్ నేతలకు తగిన గౌరవం కల్పించాల్సివున్నందున యనమలకు ప్రొటోకాల్ పదవి ఇవ్వాల్సిందేనని ఆయన అనుచరులు పట్టుబడుతున్నారని చెబుతున్నారు. తమ నేతను పట్టించుకోవాలని అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారని చెబుతున్నారు.

# సిరాజ్ కొత్త వ్యాపారం.. వీడియో చూశారా?




టీమిండియా స్టార్ ఫాస్ట్ బౌలర్, హైదరాబాదీ క్రికెటర్ మహ్మద్ సిరాజ్ ఇప్పుడు సరికొత్త రంగంలోకి అడుగుపెట్టారు. తన సోదరుడితో కలిసి ఫుడ్ బిజినెస్ ప్రారంభించి అందరినీ ఆశ్చర్యపరిచారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో JOHARFA అనే లగ్జరీ రెస్టారెంట్‌ను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. ప్రస్తుతం ఈ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

ఈ రెస్టారెంట్ మొఘల్, పర్షియన్, అరేబియన్, చైనీస్ వంటకాలతో పాటు లగ్జరీ డైనింగ్ అనుభూతిని అందించేలా ప్రత్యేకంగా డిజైన్ చేయబడింది. హైదరాబాదీ బిర్యానీ నుండి షవర్మా, కబాబ్స్ వరకు అనేక రకాల డిష్‌లు మెనూలో ఉన్నాయని తెలుస్తోంది. సిరాజ్ అభిమానులు, ఫుడ్ లవర్స్ ఇప్పటికే అక్కడికి వచ్చి రుచి చూస్తున్నారు.

**క్రికెట్ నుంచి కొత్త అడుగు**

మైదానంలో వికెట్లు పడగొడుతూ భారత్‌కు విజయాలను అందిస్తున్న సిరాజ్ ఇప్పుడు రెస్టారెంట్ రంగంలోనూ అదే జోరుతో ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. తక్కువ కాలంలోనే పేరొందిన ఆటగాడిగా పేరు తెచ్చుకున్న సిరాజ్, తన పేరును బిజినెస్‌లోనూ కొనసాగించాలనే లక్ష్యంతో ఈ కొత్త ప్రయాణం మొదలుపెట్టారు.

**రెస్టారెంట్ ప్రత్యేకతలు**

హై-ఎండ్ ఇంటీరియర్ డిజైన్ తో రెస్టారెంట్ లోపలి భాగం అత్యాధునిక డిజైన్‌తో ఆకట్టుకుంటుంది.

కుటుంబ భోజనాలకు అనుకూలమైన వాతావరణం కల్పించారు. కుటుంబంతో కలిసి హాయిగా భోజనం చేయడానికి అనువైన వాతావరణాన్ని కలిగి ఉంది. వివిధ రకాల ప్రముఖ వంటకాలకు ప్రాధాన్యత ఇస్తూ మెనూ రూపొందించబడింది. ఆహారం ప్రెజెంటేషన్ , పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు.

ఈ వీడియోలు చూసిన నెటిజన్లు “సిరాజ్‌కి హ్యాట్సాఫ్”, “క్రికెట్ బౌలింగ్‌లాగే బిజినెస్‌లోనూ స్ట్రైక్ చేస్తాడనుకుంటున్నాం” అంటూ సోషల్ మీడియాలో ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

మహ్మద్ సిరాజ్ కేవలం ఒక స్పోర్ట్స్‌స్టార్‌గానే కాకుండా, ఒక యువ పారిశ్రామికవేత్తగా కూడా తనను తాను నిలబెట్టుకుంటున్న తీరు అభినందనీయం. JOHARFA రెస్టారెంట్ తన స్టైల్‌లో సూపర్ హిట్ అవుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.

# టీ-కాంగ్రెస్‌కు ఏమైంది? ఎందెందు చూసినా.. సమస్యలే!



తెలంగాణలో కష్టపడి అధికారంలోకి వచ్చారు. ప్రజలకు ఉన్నదానిలోనే కాదనకుండా మేలు చేస్తున్నారు. సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. అందరూ ఐక్యంగా ఉంటే.. వచ్చే ఎన్నికల్లోనూ విజయం దక్కించు కునే అవకాశం కూడా ఉంటుంది. కానీ.. ఆ ఐక్యతే కొరవడుతోంది. ఎవరికి వారు.. ఎక్కడికక్కడ అన్నట్టుగా వివాదాలు.. విభేదాలతోనే కాలం వెళ్లదీస్తున్నారు. ఎందెందు చూసినా.. సమస్యలే కనిపిస్తున్నాయి. ఇదీ.. తెలంగాణ అధికార పార్టీ కాంగ్రెస్‌లో కనిపిస్తున్న ముఖ చిత్రం!ఈ మాట ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే.. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఇప్పటికి మూడు సార్లు క్రమశిక్షణ సంఘాలను ఏర్పాటు చేసి.. నాయకులపై చర్చించినందుకే!. సాధారణంగా అధికారంలో ఉన్నప్పుడు చిన్నపాటి వివాదాలు వస్తాయి. వాటిని సరిపుచ్చుకునే అవకాశం కూడా ఉంటుంది. కానీ, తాజాగా సీనియర్ నాయకుడు మల్లు రవినేతృత్వంలో వేసిన క్రమశిక్షణ సంఘానికి అసలు క్షేత్రస్థాయిలో ఉన్న వివాదాలను గమనిస్తే.. తలపట్టుకునే పరిస్థితి వచ్చింది.వరంగల్ నుంచి హైదరాబాద్ వరకు.. దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ వివాదాలు, ఆధిపత్య పోరు... ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం వంటివి స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎటు వైపు నిలబడి ఎలాంటి తీర్పు ఇచ్చినా.. ఇబ్బందే అనే పరిస్థితి పార్టీలో ఏర్పడింది. వరంగల్‌లో మంత్రి కొండా సురేఖ కుంటుం బానికి వ్యతిరేకంగా.. గ్రామ స్థాయి నుంచి నగర స్థాయి వరకు వ్యతిరేకులు పోటెత్తారు. ఇక, ఆసిఫా బాద్ జిల్లాలో రాగి శ్రీనివాస్ దూకుడు పై సొంత నాయకులే విస్తుబోతున్నారు.

దీంతో ఆయనపై చర్యలు తీసుకోవాలని 20పైగా ఫిర్యాదులు అందినట్టు సమాచారం. ఖైరతాబాద్ లో బీఆర్ ఎస్ నుంచి వచ్చిన దానం నాగేందర్‌కు.. మాజీ కాంగ్రెస్ నేత పీజేఆర్ కుమార్తెకు మధ్య తారస్థాయి లో వివాదాలు కొనసాగుతున్నాయి. ఆమె కూడా ఫిర్యాదులు చేశారు. ఆమెపై దానం అనుచరులు ఫిర్యాదు లు ఇచ్చారు. మరోవైపు.. కంట్లో నలుసు మాదిరిగా జీవన్ రెడ్డి వ్యవహారం ఉంది. పఠాన్ చెరు నియోజక వర్గంలోనూ గూడెం మహిపాల్ రెడ్డి చుట్టూ వివాదాలు ముసురుకున్నాయి. ఇలా.. మొత్తంగా టీ కాంగ్రెస్‌లో వివాదాల పర్వం పెరుగుతూనే ఉంది. ఇవి పైకి కనిపిస్తున్నవని.. కనిపించని వివాదాలు.. అనేకం ఉన్నా యని పరిశీలకులు చెబుతున్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# క్రమ"శిక్ష"ణ ఎక్కడ?

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రమంగా పార్టీపైన పట్టుబిగించే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ కు ఎవరూ శత్రువులుండరు. ఆ పార్టీ నేతలే. ఇది ఇప్పుడు మొదలయింది కాదు. దేశంలో ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా లేకపోయినా పైకి పార్టీ లేచే కొద్దీ కిందకు లాగే వాళ్లు ఎక్కువ మంది ఉంటారు. అందుకే చాలా మంది చాలా రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు ప్రత్యర్థి పార్టీల నేతల కంటే సొంత పార్టీ నేతలకే ఎక్కువ భయపడుతుంటారు. అందుకు కారణం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది తమ కారణంగానే నని భావించి తనకు సరైన ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటారు. ఎమ్మెల్యే టిక్కెట్ రాకపోతే.. ఎమ్మెల్సీని అడుగుతారు. అదిఇస్తే మంత్రి పదవి సంగతేంటని ప్రశ్నిస్తారు.

**అన్నీ గాంధీ భవన్ నుంచి డిమాండ్లే...**

కుటుంబంలో ఒకరికి టిక్కెట్ ఇచ్చి మంత్రిపదవిని ఇచ్చినా మిగిలిన కుటుంబ సభ్యుల మాటేంటని నిలదీస్తారు. ఇక ఎప్పుడూ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయని వారు, వారి వల్ల ఒక్క ఓటు కూడా కాంగ్రెస్ గుర్తుపై వేయించలేని వారు సయితం తమకు పదవులకు కావాలని కోరతారు. కోరడమే కాదు గాంధీభవన్ లో కూర్చుని మరీ డిమాండ్ చేస్తారు. ఏకంగా మీడియా సమావేశం పెట్టి సొంత పార్టీ పైన, ప్రభుత్వంపైన విమర్శలు చేయడానికి కూడా వెనుకాడరు. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ పాదయాత్రతో కాంగ్రెస్ సుదీర్ఘకాలం తర్వాత అధికారంలోకి వచ్చినా ఆ విజయం తమవల్లనేనంటూ డప్పాలుకొట్టుకున్న వారు అనేక మంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి కూడా అసంతృప్తుల బెడద 2004 ముందు నుంచి ఆయన మరణించేంత వరకూ తప్పలేదు.

**పార్టీపై దృష్టిపెట్టాలనకుంటున్నా....**

ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు కావస్తుండటంతో ఇప్పటి వరకూ పార్టీ విషయాలను పెద్దగా పట్టించుకోలేదు. ఆయన ఎక్కువగా పాలనపైనే ఫోకస్ పెట్టారు. మంత్రి వర్గ విస్తరణ కూడా పూర్తి కావడంతో పాటు స్థానికసంస్థల ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాంగ్రెస్ పార్టీని గాడిలో పెట్టాల్సిన అవసరం ఏర్పడింది. నియోజకవర్గ స్థాయి నేతలు కూడా మీసాలు మెలేస్తుండటం, సీనియర్ నేతలపైనా, మంత్రులపైనా విమర్శలు చేస్తుండటంతో రేవంత్ రెడ్డి పార్టీ అధినాయకత్వంతో మట్లాడి క్రమశిక్షణ కమిటిని నియమించుకున్నారు.క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ గా ఉన్న వారు సయితం తమ ఇలాకాలో సొంత పార్టీ నేతలను విమర్శలు చేయడం కొంత ఇబ్బందిగా మారింది. పీసీసీ అధ్యక్షుడి హెూదాలో మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న హెచ్చరికలు పెద్దగా పనిచేయడంలేదు.


**నాడు జగ్గయ్యపేటలో వైఎస్...**

కాంగ్రెస్ లో క్రమశిక్షణ కమిటీ అనేది ఒక బ్రహ్మపదార్థం. 1999లో ఒక ఇన్సిడెంట్ గురించి మాట్లాడుకుందాం. అప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్. కృష్ణా జిల్లా పర్యటనకు రోడ్డు మార్గాన బయలుదేరి వచ్చారు. జగ్గయ్య పేట అడ్డరోడ్డువద్ద సామినేని ఉదయభాను అనుచరులు మరొక కాంగ్రెస్ నేతను చితక బాదారు. ఆ నేత వైఎస్ కారులో ఉన్నా సరే కారు అద్దాలు బద్దలు కొట్టి బయటకు లాగి కొట్టారు. వెంటనే నందిగామలోని వసంత నాగేశ్వరరావు ఇంట్లో మీడియా సమావేశం పెట్టిన వైఎస్ సామినేని ఉదయభానును ఆరేళ్ల పాటు పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ ఆరు నెలలకు తిరక్కముందే జరిగిన ఎన్నికల్లో ఉదయ భానుకు టిక్కెట్ వచ్చింది. 1999లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుంచి గెలిచారు.

**ఇప్పుడు మల్లురవి నేతృత్వంలో...**

అట్లుంటుది కాంగ్రెస్ పార్టీ యవ్వారం. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా క్రమశిక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. తనకు బాగా సన్నిహితుడైన నాగర్ కర్నూలు ఎంపీ మల్లురవిని క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ గా నియమించారు.ఈ కమిటీ బెదిరింపులకు కాంగ్రెస్ నేతలు తలొగ్గుతారా? తోకముడుస్తారా? అంటే నవ్వడం మినహా మరొక సమాధానం రాదు. కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ అంటే కోరలు లేని పాము వంటిదని కార్యకర్తల నుంచి నేతల వరకూ అందరికీ తెలుసు. అందుకే ఇప్పుడు ఏర్పడిన క్రమశిక్షణ కమిటీ పార్టీ నేతలపై చర్యలు తీసుకుంటారని భావించడం అత్యాశే అవుతుంది. కొండా మురళిపైనో, మరొకరిపైనో వేటు వేసే ధైర్యం కాదు..కాదు... నిర్ణయం తీసుకునే హక్కు ఈ కమిటీకి లేదనే చెప్పాలి. అందుకే హస్తం పార్టీ అలా ఎప్పుడూ వెలిగిపోతుంది.

# జ్వరాలు, జలుబు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటీ



వర్షాకాలం వచ్చేసింది. ఇప్పుడిప్పుడే చిన్న జల్లులు కాస్తా.. వర్షాలుగా మారుతున్నారు. ఈ కాలంలో రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. వాతావరణంలో మార్పులు కూడా రావచ్చు. ఫ్లూ, దగ్గు, జలుబు లాంటి ఇతర వైరల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా వర్షాకాలంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. వాటిని నివారించేందుకు చిట్కాలు కూడా చాలానే ఉన్నాయి. వైరల్ ఇన్ఫెక్షన్లు, గొంతునొప్పి, దగ్గు, జలుబు మినహా దాదాపు ప్రతిదీ రుతుపవనాల్లో ఆహ్లాదకరంగా ఉంటుంది. వేడి, తాజా అనుభూతి నుంచి ఉపశమనంతో పాటు, రుతుపవనాలు ఈ వ్యాధులకు కారణమయ్యే చాలా సూక్ష్మజీవులను కూడా తీసుకువస్తాయి. వైరల్ జ్వరం అంటువ్యాధి, జ్వరం, సాధారణ ఫ్లూ, కడుపు సమస్యలు, స్వైన్ ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్లకు ఈ కాలం మరింత దోహదం చేస్తుంది. వైరల్ ఇన్ఫెక్షన్ అత్యంత సాధారణ లక్షణం జ్వరం. జ్వరం అనేది సాధారణంగా మీ శరీరం ఒక రకమైన బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి ప్రయత్నిస్తున్నదనే సంకేతం. ఈ వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్‌లను అరికట్టడంలో సహాయపడే కొన్ని ప్రభావవంతమైన చిట్కాలేంటో ఇప్పుడు చూద్దాం.

**1. పరిశుభ్రత**

సరైన పరిశుభ్రత పాటించడం వల్ల వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. భోజనానికి ముందు, తర్వాత, తుమ్ములు, దగ్గు, పెంపుడు జంతువులు, తోట పని, వాష్‌రూమ్‌ని ఉపయోగించడం లాంటి పనులు చేయడం సాధారణమైన విషయమే. కాబట్టి తినే ముందు, తర్వాత మీ చేతులను కడుక్కోవడం మర్చిపోకండి. అలాగే, బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా ఉండటానికి మీరు మీ గాయాలు కాకుండా చూసుకోండి.

**2. ఇంట్లో వండిన ఆహారాన్ని తినండి**

మీరు తినే ఆహారమే,, మీకు వైరస్‌లు, ఇన్‌ఫెక్షన్‌లను కలిగిస్తుందన్న విషయం మర్చిపోకండి. వర్షాకాలంలో మీ రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తినడం మంచిది. ఈ కాలంలో బయటి ఆహారాన్ని తినడం మానుకోండి. ఇది చాలా సూక్ష్మక్రిములు సంతానోత్పత్తి చేయడంతో అపరిశుభ్ర వాతావరణంలో ఉండిపోయే అవకాశం ఉంది. వర్షాకాలంలో కట్ చేసిన పండ్లు, కూరగాయలను తినకుండా ఉండాలని కూడా సలహా ఇస్తారు.

**3. హైడ్రేటెడ్ గా ఉండండి**

మిమ్మల్ని మీరు బాగా హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం అనేది మెరుగైన ఆరోగ్యానికి ఉత్తమ చిట్కా. ఇది ఎల్లప్పుడూ మీకు అనుకూలంగా పని చేస్తుంది. ఇది మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతే కాకుండా ఇది వ్యాధులు రాకుండా చేస్తుంది, బరువు తగ్గడానికి సహాయం చేయడంతో పాటు, హైడ్రేటెడ్ గా ఉండడం వల్ల జెర్మ్స్, ఇన్ఫెక్షన్‌లతో పోరాడడంలో సహాయపడుతుంది.

**4. బాగా నిద్రపోండి**

ఆరోగ్యకరమైన రోగనిరోధక శక్తికి మంచి రాత్రి నిద్ర ముఖ్యం. నిద్రను కోల్పోవడం లేదా రోజుకు ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల నిద్ర లేమికి దారి తీయవచ్చు. తద్వారా మీరు అలసిపోయినట్లు, అలసటతో ఉంటారు. ఇది మీ శరీరాన్ని బలహీనంగా చేస్తుంది. అంటువ్యాధులు, వైరల్ ఫీవర్‌ను అంటుకునే అవకాశం కూడా చాలా ఉంటుంది.

**5. కలుషితమైన నీటికి దూరంగా ఉండండి**

హైడ్రేటెడ్‌గా ఉండటం ఎంత ముఖ్యమో, నీరు స్వచ్ఛంగా, శుభ్రంగా ఉండేలా చూసుకోవడం కూడా చాలా ముఖ్యం.

**6. వంట చేయడానికి ముందు పండ్లు, కూరగాయలను కడగాలి**

సీజన్‌తో సంబంధం లేకుండా ఇది ఎప్పుడూ పాటించాల్సిన ఒక ముఖ్యమైన చిట్కా. వంట చేయడానికి ముందు, కూరగాయలు, పండ్లను బాగా కడగాలి. పండ్లు, కూరగాయలు మీ దగ్గరకు వచ్చే కన్నా ముందు, అవి దుమ్ము, ధూళి, హానికరమైన బ్యాక్టీరియాకు గురవుతాయి. ఇవి వైరల్ జ్వరం, ఇన్ఫెక్షన్‌లను కలిగిస్తాయి.

**7. జలుబు లేదా జ్వరంతో బాధపడుతున్నప్పుడు పంచుకోవడం మానుకోండి**

పైన చెప్పినట్లుగా, వైరల్ జ్వరం అంటువ్యాధి. మీరు ఇప్పటికే ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లయితే లేదా జలుబు లేదా దగ్గుతో బాధపడుతుంటే, మీ ఆహారం, పానీయాలను ఎవరితోనూ పంచుకోవద్దు. వ్యాధి సోకిన వ్యక్తి నుంచి ఆరోగ్యకరమైన వ్యక్తిగా మారడానికి కొన్ని సూక్ష్మక్రిములు మాత్రమే అవసరం.

**8. నివారణ కంటే నివారణ ఉత్తమం**

వర్షాకాలంలో మిమ్మల్ని మీరు రక్షించుకోండి. వేడి సూప్‌లు, పులియబెట్టిన ఆహారాలు, ఎండిన పండ్లు, గింజలు, ఆకు పచ్చని కూరగాయలు వంటి కొన్ని రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలతో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోండి. ఫ్లూ వ్యాక్సిన్‌ని పొందండి. మీ చుట్టూ ఉన్న ఇతరులను కూడా అదే విధంగా చేయమని ప్రోత్సహించండి.

# బరువు తగ్గాలి... లేకపోతే ఎన్ని సమస్యలో!

## 200 కోట్లకు చేరువలో అధికబరువుతో బాధపడుతున్న వారి సంఖ్య

## 650 మిలియన్ల మంది ఊబకాయులే!

## హార్ట్ డిసీజ్ లు, క్యాన్సర్లకు అధికబరువుతో లింకు

## ఊబకాయులను వెంటాడే మధుమేహం!



ఒబేసిటీ... అదే స్థూలకాయం! ప్రపంచవ్యాప్తంగా అనేకమందిని వేధిస్తున్న సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గణాంకాల ప్రకారం 2016 నాటికి ప్రపంచంలో 1.9 బిలియన్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. 2021 గణాంకాల ప్రకారం వారిలో 650 మిలియన్ల మంది ఊబకాయులేనట. 18 అంతకంటే ఎక్కువ వయసున్న వారిలో అధికబరువు, ఊబకాయంతో బాధపడుతున్నవారిని పరిగణనలోకి తీసుకుని డబ్ల్యూహెచ్ఓ ఈ నివేదిక రూపొందించింది. ఊబకాయం నివారణ, ఊబకాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య సంస్థ తాజాగా కార్యాచరణ రూపొందింది. బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) 30 పాయింట్లు దాటితే వారిని ఊబకాయులుగా పరిగణిస్తారు. బీఎంఐ 25 పాయింట్ల నుంచి 30 పాయింట్ల మధ్య ఉంటే వారిని అధిక బరువుతో బాధపడుతున్నవారిగా భావిస్తారు. ఒబేసిటి బాధితులు బయటకు కనిపించని జబ్బుల బారినపడే ముప్పు అధికం అని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. ఊబకాయం వల్ల శరీరంలోని అవయవాలు, కీలక వ్యవస్థలు ప్రభావితం అవుతాయి. ముఖ్యంగా, గుండెను ఇది బాగా దెబ్బతీస్తుందట. 2012లో చోటు చేసుకున్న హృద్రోగ, స్ట్రోక్ మరణాల్లో అత్యధికులు ఒబేసిటీతో బాధపడుతున్నవారేనని వెల్లడైంది. అధిక బీఎంఐ కలిగివున్న వారిలో కార్డియోవాస్కులార్ వ్యాధులు గుట్టుచప్పుడు కాకుండా పెరిగిపోతున్నట్టు గుర్తించారు. అంతేకాదు, ఈ ఒబేసిటీ రక్తంలో చక్కెర స్థాయిలను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది జీవక్రియలను అస్తవ్యస్తం చేయడం వల్ల మధుమేహం బారినపడే అవకాశాలు అత్యధికంగా ఉంటాయి. నడుం చుట్టూ ఉండే అదనపు కొవ్వు కారణంగా శరీరం ఇన్సులిన్ కు స్పందించే సామర్థ్యాన్ని కోల్పోతుంది. దాంతో కొవ్వులను, కార్బోహైడ్రేట్లను ప్రాసెస్ చేసే శక్తి తగ్గిపోతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయులు పెరిగిపోతాయి.

అంతేకాదు, అధిక బరువు, ఊబకాయం వల్ల శరీరంలోని ఎముకలు, కీళ్లపై అధిక భారం పడుతుంది. ఒబేసిటీ ఉన్నవారు ఆస్టియో ఆర్థ్రయిటిస్ బారినపడే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా, ఒబేసిటీ వల్ల అనేక శరీర భాగాల్లో క్యాన్సర్ కారక కణజాలం పెరుగుతుంది. ఐసోఫేగస్, పేంక్రియాస్, పెద్ద పేగు, పురీషనాళం, రొమ్ము, కిడ్నీ, గాల్ బ్లాడర్, గర్భకోశ క్యాన్సర్లకు ఒబేసిటీకి సంబంధం ఉన్నట్టు అనేక పరిశోధనల్లో వెల్లడైంది. అటు, మహిళల్లో గర్భధారణ, ప్రసవం తదితర అంశాలను కూడా ఊబకాయం ప్రభావితం చేస్తుంది. గర్భం నిలవకపోవడం, గర్భవతుల్లో కనిపించే మధుమేహం, ప్రీఎక్లాంప్సియా వంటి దుష్పరిణామాలు కలుగుతాయి. అధికబరువు, ఒబేసిటీ బాధితులు శ్వాస సంబంధ సమస్యలతోనూ బాధపడుతుంటారు. వీరిలో పేరుకుపోయిన కొవ్వులు హృదయ కుహరం సరళతను తగ్గిస్తాయి. ఊపిరితిత్తులకు అనుసంధానమైన శ్వాసనాళాలను కుచించుకుపోయేలా చేస్తాయి. ఊబకాయం తగ్గించుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం సులువైన మార్గాలు. చక్కెర, కొవ్వు ఉంటే ఆహారం పరిమితంగా తీసుకోవాల్సి ఉంటుంది. పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, శుద్ధి చేయని ఆహార పదార్థాలు, ప్యాకేజ్డ్ ఫుడ్ కు దూరంగా ఉండాలి.

# వివాహంతో అఖిల్ కెరీర్ మారబోతుందా?



ఇటీవలే అక్కినేని వారసుడు అఖిల్ వైవాహిక జీవితంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. ముంబైకి చెందిన జైనబ్ రవ్జీని వివాహం చేసుకుని ఓ ఇంటి వాడయ్యాడు. బ్యాచ్లర్ లైఫ్ కి గుడ్ బై చెప్పేసాడు. మరి ధాంపత్య జీవితం అఖిల్ కెరీర్ ని మార్చే అవకాశం ఉందా? బ్యాచిలర్ లైఫ్ కంటే మ్యారీడ్ లైఫ్ అతడి వృత్తిగత జీవితాన్ని ట్రాక్ లో పెట్టే అవకాశం ఉందా? అంటే అవుననే అనాలి.'అఖిల్' అనే చిత్రంతో హీరోగా లాంచ్ అయిన అఖిల్ కు తొలి చిత్రం తేడా కొట్టింది. అక్కినేని వారసుడు గ్రాండ్ గా లాంచ్ అయిన అంచనాలు అందుకోలేకపోయాడు. అటుపై నటించిన హలో యావరేజ్ గా ఆడింది. మిస్టర్ మజ్ను ప్లాప్ అయింది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచలర్ మాత్రం అఖిల్ ప్లాప్ ల బారి నుంచి బయట పడేసింది. ఆ సినిమా మంచి ఫలితాలే సాధించింది. కానీ అక్కినేని ఫ్యామిలీ రేంజ్ హిట్ కాదది.దీంతో 'ఏంజెట్' కోసం అఖిల్ చాలా శ్రమపడ్డాడు. సిక్స్ ప్యాక్ లుక్...భారీ యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో చేసిన చిత్రమిది. కట్ చేస్తే అన్ని సినిమాల కంటే దారుణమైన ఫలితాన్ని అందించింది. ఇలా నటించిన ఐదు సినిమాల్లో రెండు మాత్రమే ఊరటనిచ్చాయి. ఇదంతా అఖిల్ పెళ్లికి ముందు జరిగింది. అంటే అఖిల్ కెరీర్ లో ఫస్ట్ ఇన్నింగ్స్ ఇలా ముగిసింది. సెకెండ్ ఇన్నింగ్స్ జైనబ్ రవ్జీ జీవితంలోకి రావడంతో మొద లైంది.జీవిత భాగస్వామి రాకతో కెరీర్ లో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటాయంటారు. పాజిటివ్ కోణంలో చూస్తే జీవితం మరింత గొప్పగా ప్రశాంతంగా, సక్సెస్ ఫుల్ గా ఉంటుందని పెద్దలు చెప్పే మాట. ఆ ప్రకారం చూస్తే అఖిల్ ప్రోఫెషనల్ కెరీర్ కి వివాహం కలిసి రావాలి. వివాహం అనంతరం రిలీజ్ అయ్యే తొలి సినిమా 'లెనిన్' . ప్రస్తుతం ఈ సినిమా ఆన్ సెట్స్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

## గోల్డెన్ గ్లో: ఎ రేడియంట్ పోర్ట్రెయిట్ ఆఫ్ గాంభీర్యం



## అవ్నీత్ కౌర్ మండుతున్న ఆరెంజ్ దుస్తులలో వేడిని పెంచింది



## రష్మిక టాలెంట్ కి లక్కు కూడా బోనస్..!

కన్నడ భామ రష్మిక నేషనల్ వైడ్ గా కొనసాగుతున్న ఫాం చూస్తుంటే మిగతా హీరోయిన్స్ షాక్ అవ్వక తప్పదు. నేషనల్ క్రష్ అన్న పేరుని సార్థకం చేస్తూ ఆమె చేస్తున్న సినిమాలు అవి పొందుతున్న విజయాలు నెక్ట్ లెవెల్ అనిపిస్తున్నాయి. రీసెంట్ గా రష్మిక కుబేర సినిమాతో మరో సూపర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది. ధనుష్ లీడ్ రోల్ లో నటించిన కుబేర సినిమాలో నాగార్జున కూడా వన్ ఆఫ్ ది కీ రోల్ చేశారు. శేఖర్ కమ్ముల ఈ కథ నడిపించిన తీరు ఆడియన్స్ ని ఇంప్రెస్ చేసింది.రష్మిక మందన్న కూడా తన పాత్ర నిడివి తక్కువ ఉన్నా కూడా సూపర్ అనిపించుకుంది. ఒక సినిమా సక్సెస్ కు అందరు కారణమే అన్నట్టుగా అన్ని బాగా కుదిరి కుబేరని సూపర్ హిట్ చేశాయి. ఐతే కుబేర సక్సెస్ తో రష్మిక పేరు మరోసారి మారుమోగిపోతుంది. అమ్మడు ఏ సినిమా చేస్తే ఆ సినిమా నేషనల్ వైడ్ గా ట్రెండ్ అవుతుంది. ఇక సౌత్ ఇండస్ట్రీ ని అయితే రష్మిక షేక్ చేస్తుందని చెప్పొచ్చు.తన కథల ఎంపిక కావొచ్చు.. ఆ సినిమాల్లో ఆమె పాత్ర కావొచ్చు.. వాటికి ఆమె చేసే అభినయం కావొచ్చు ఏదైనా సరే లక్కంటే రష్మికదే అనేలా చేస్తుంది. ఐతే ఇదంతా కూడా లక్ తో వచ్చే సక్సెస్ అని చెప్పలేం. టాలెంట్ తో పాటు లక్ ఉంటేనే ఇలాంటి సక్సెస్ లు వస్తాయి. రష్మిక టాలెంట్ లక్ రెండు కూడా అలా సమానంగా ఉన్నాయి. అందుకే అమ్మడు ఇలా వరుస సక్సెస్ లతో దూసుకెళ్తుంది.



రష్మిక సినిమా చేస్తే చాలు అది సూపర్ హిట్ అన్నట్టే లెక్క అనేలా అమ్మడి ఫాం ఉంది. సౌత్ సినిమాలతో పాటు పాన్ ఇండియా సినిమాలతో సక్సెస్ కొడుతున్న రష్మిక బాలీవుడ్ సినిమాల్లో కూడా రాణిస్తుంది. కొత్త హీరోయిన్స్ ఎంతమంది వచ్చినా కూడా రష్మిక క్రేజ్ మాత్రం టచ్ చేయలేకపోతున్నారు. తప్పకుండా రష్మిక మరికొన్నాళ్లు ఇదే సక్సెస్ మేనియా కొనసాగించే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. రష్మిక నెక్ట్ ది గర్ల్ ఫ్రెండ్ గా రాబోతుంది. ఆ సినిమా తర్వాత విజయ్ దేవరకొండ తో సినిమా ఉంటుందని తెలుస్తుంది. సో రాబోతున్న సినిమాలకు కూడా రష్మిక లక్ తోడై ఆ ప్రాజెక్ట్ లు కూడా సూపర్ హిట్ కొట్టే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు.